# ఎన్నికల నిర్వహణకు జిల్లా యంత్రాంగం సిద్ధం

- జిల్లా ఎన్నికల అధికారి రోనాల్డ్ రోస్ వెల్లడి
- ఎంసీఎంసీ అనుమతి లేకుండా ఎన్నికల ప్రచార ప్రకటనలు ప్రచురించరాదు
- 72,48 గంటల నిశ్శబ్ద కాలం నిబంధనలు విధిగా పాటించాలి




హైదరాబాద్, మేజర్ న్యూస్ (సిటీ ప్రతినిధి):జిల్లాలో పార్లమెంట్, ఎన్నికల నిర్వహణకు జిల్లా యంత్రాంగం అన్ని ఏర్పాట్లతో సిద్ధంగా ఉందని జిల్లా ఎన్నికల అధికారి, జిహెచ్ఎంసి కమిషనర్ రోనాల్డ్ రోస్ తెలిపారు.శుక్రవారం టూరిజం ప్లాజా లో పోలింగ్ నిర్వహణ ఏర్పాట్లు, పోలింగ్ కు 72 గంటలు, 48 గంటల ముందు అత్యంత కీలకమైన నిశ్శబ్ద కాలం నకు స్పందించిన నిబంధనలపై సిపి శ్రీనివాస్ రెడ్డి, హైదరాబాద్ కలెక్టర్ రిటర్నింగ్ అధికారి దురిశెట్టి అనుదీప్, సికింద్రాబాద్ రిటర్నింగ్ అధికారి హేమంత్ కేశవ్ పాటిల్, సికింద్రాబాద్ కంటోన్మెంట్ రిటర్నింగ్ అధికారి, సీఈవో మధుకర్ నాయక్ లతో కలిసి జిల్లా ఎన్నికల అధికారి రోనాల్డ్ రోస్ మీడియా ప్రతినిధులతో ప్రెస్ మీట్ నిర్వాహించారు. ఈ సందర్భంగా రోనాల్డ్ రోస్ మాట్లాడుతూ జిల్లాలో హైదరాబాద్ సికింద్రాబాద్ పార్లమెంట్ నియోజకవర్గాలకు, సికింద్రాబాద్ కంటోన్మెంట్ అసెంబ్లీ నియోజకవర్గం పోలింగ్ నిర్వహణకు మిగతా 2లో

# రాగిడి లక్ష్మారెడ్డి పాదయాత్ర



కాప్రా,మేజర్ న్యూస్.. బండారి లక్ష్మారెడ్డి ముఖ్య అతిథిగా మల్కాజ్గిరి పార్లమెంట్ నియోజకవర్గం అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి తో కలిసి కార్పొరేటర్ జేరిపోతుల ప్రభుదాస్, మాజీ కార్పొరేటర్ గుండారపు శ్రీనివాస్ రెడ్డి ల ఆధ్వర్యంలో మీర్పేట్ హెచ్ బీ కాలనీ డివిజన్ లో భారీ ర్యాలీతో పాదయాత్ర నిర్వహించారు. డివిజన్ పరిధిలోని రాజీవ్ నగర్ కమ్యూనిటీ హాల్ వద్ద ఉన్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్, బాబు జగ్జీవన్ రామ్ ల విగ్రహాలకు పూలమాలలు వేసి పాదయాత్ర ప్రారంభించారు. ఈ భారీ పాదయాత్ర ర్యాలీ కార్యకర్తల్లో జోష్ నింపింది. పార్టీ శ్రేణులు అంతా కూడా డాన్సులతో సందడి చేశారు. మిగతా 2లో

## నన్ను ఆశీర్వదించి గెలిపించండి... మీ సమస్యలన్నీ తీరుస్తా

మధురానగర్ కార్నర్ మీటింగ్‌లో కాంగ్రెస్ అభ్యర్థి దానం నాగేందర్



వెంగళరావునగర్, మేజర్‌న్యూస్: 'నన్ను ఆశీర్వదించి ఎంపీగా గెలిపించండి...నియోజకవర్గంలో నెలకొన్న సమస్యలన్నీ పరిష్కరిస్తా' అని సికింద్రాబాద్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి దానం నాగేందర్ ఓటర్లకు హామీ ఇచ్చారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా జూబ్లీహిల్స్ అసెంబ్లీ నియోజకవర్గం వెంగళరావునగర్ డివిజన్ మధురానగర్ కాలనీ వెల్లంకి ఫుడ్స్ కూడలిలో గురువారం రాత్రి ఏర్పాటు చేసిన కార్నర్ మీటింగ్‌కు దానం నాగేందర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల 13న జరగబోయే ఎన్నికల్లో తనను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. తాను ఎంపీగా గెలిచిన అనంతరం సికింద్రాబాద్ నియోజకవర్గంలో అభివృద్ధి అంటే ఏంటో చేసి చూపిస్తానన్నారు. నియోజకవర్గంలో నెలకొన్న సమస్యలన్నిటినీ పరిష్కరిస్తానని ఈ సందర్భంగా ఆయన ప్రజలకు హామీ ఇచ్చారు. అంతకు ముందు జూబ్లీహిల్స్ అసెంబ్లీ కాంగ్రెస్ పార్టీ కంటెస్టెడ్ ఎమ్మెల్యే అజారుద్దీన్, పార్టీ నియోజకవర్గ సీనియర్ నాయకులు దేవిరెడ్డి నాగార్జునరెడ్డి తదితరులతో కలిసి మధురానగర్, వెంగళరావునగర్ తదితర కాలనీల్లో ఎన్నికల ప్రచార రథంపై నుంచి ప్రజలకు అభివాదం చేస్తూ పర్యటించారు. ఈ సందర్భంగా దానం నాగేందర్‌కు స్థానికుల నుండి విశేష స్పందన లభించింది. కార్యక్రమంలో పార్టీ మహిళా నేత రమ్యారావు, చిలకల వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలు మరిచిన సర్కార్

ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి




కర్మన్ ఘాట్,మేజర్ న్యూస్: మల్కాజిగిరి పార్లమెంటు ఎన్నికల్లో బాగంగా శుక్రవారం ఎల్.బి.నగర్ శాసనసభ్యులు దేవిరెడ్డి సుధీర్ రెడ్డి మల్కాజిగిరి పార్లమెంటు భారస పార్టీ అభ్యర్థి రాగిడి లక్మారెడ్డి కి మద్దతుగా మాన్సూరాబాద్ డివిజన్ పరిధిలోని ఇందిర నగర్ నుంచి మాన్సూరాబాద్ ఓల్డ్ విలేజ్ వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మిగతా 2లో

# పట్నం సునీత మహేందర్ రెడ్డి గెలువు కోసం నారీ న్యాయ సమ్మేళనం



కొంపల్లి మేజర్ న్యూస్ : తెలంగాణలో పార్లమెంట్ ఎన్నికలు మరో మూడు రోజులు ఉన్న నేపథ్యంలో మహిళా కాంగ్రెస్ ప్రచారం జోరందుకుంది.

మల్కాజ్గిరి కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి పట్నం సునీత మహేందర్ రెడ్డి గెలువును కాంక్షిస్తూ శుక్రవారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గం కొంపల్లి లోని కేవీఆర్ కన్వెన్షన్ హాల్ నందు, మేడ్చల్ జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు రాజానోళ్ల లక్ష్మి ఆధ్వర్యంలో నారి న్యాయ సమ్మేళనం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా అఖిల భారత మహిళా కాంగ్రెస్ ప్రెసిడెంట్ అల్కా లాంబ, తెలంగాణ రాష్ట్ర మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు సునీత రావు, ఏఐసీసీ పార్లమెంట్ ఎన్నికల అబ్జర్వర్ కాంగ్రెస్ ఎంపీ జ్యోతి మణి, కుత్బుల్లాపూర్ కాంగ్రెస్ మహిళా నేత, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి కందాడి జ్యోత్స్నా శివ రెడ్డిలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పట్నం సునీత మహేందర్ రెడ్డి గెలువుకోసం కృషి చెయ్యాలని పిలువునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు హరివర్ధన్ రెడ్డి, కుత్బుల్లాపూర్ కో ఆర్డినేటర్ శోభారాణి, కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్, టీపీసీసీ ప్రధాన కార్యదర్శిలు నర్సారెడ్డి భూపతి రెడ్డి, వున్నా రెడ్డి, మహిళా ప్రజా ప్రతినిధులు, మహిళా కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# అమిటీ యూనివర్శిటీ ముంబై షోకేస్ వద్ద బాంబే టైమ్స్ ఫ్యాషన్ వీక్ 2024

హైదరాబాద్: మేజర్ న్యూస్: అమిటీ యూనివర్శిటీ ముంబైలోని స్కూల్ ఆఫ్ ఫ్యాషన్ డిజైన్ అండ్ టెక్నాలజీ బాంబే టైమ్స్ ఫ్యాషన్ వీక్ 2024లో 'తరంగ్' ది కలెక్షన్‌ను ప్రదర్శించింది. 18 మంది విద్యార్థి డిజైనర్లు 20 వస్త్రాలను ప్రదర్శించారు. ఉపరితల అలంకరణ అవకాశాలు. సంప్రదాయం యొక్క స్ఫూర్తిని భవిష్యత్తు యొక్క అత్యాధునిక ఆలింగనంలోకి తీసుకువెళ్ళే మార్పుల తరంగం వంటిది. మిస్ కోకోబెరీ దివా, మిస్ యూనిటీ ఇంటర్నేషనల్ 20212022 విజేత, మిస్ ఇండియా గ్లోబల్ 2020 రన్నరప్‌గా నిలిచిన షోస్టాపర్, శ్రీమతి ఈషా వేలంకర్ మిస్ యూనివర్స్ పోటీలో పాల్గొనేందుకు సిద్ధంగా ఉన్నారు. ఆమె ఫ్యాషన్ వీక్‌లో మాత్రమే ర్యాంప్‌పై నడవలేదు; ఆమె తన సేకరణను కూడా ప్రదర్శించింది. కిరిగామి డిజైన్ ద్వారా స్వేచ్ఛా భావాన్ని వర్ణించే రెక్కలు ఉన్న వస్త్రాన్ని ధరించింది. ఈ సందర్భంగా ప్రొ.(డా.) ఎ.డబ్ల్యు. అమిటీ యూనివర్శిటీ ముంబై వైస్-ఛాన్సలర్ సంతోష్ కుమార్ మాట్లాడుతూ అమిటీ యూనివర్శిటీ ముంబయి బాంబే టైమ్స్ ఫ్యాషన్ వీక్‌తో అనుబంధం కలిగి ఉన్నందుకు గర్వంగా ఉంది, ఇది అద్భుతమైన ప్రదర్శన, ఇది రంగాల్లోని ఫ్యాషన్ పరిశ్రమలోని ప్రముఖులతో పోల్చితే మా విద్యార్థుల నైపుణ్యం యొక్క ప్రతిభను ప్రదర్శిస్తుంది. డిజైన్, కొరియోగ్రఫీ, ఫ్యాషన్ ప్రదర్శన మరియు థీమ్. డిజైన్‌లు డిజిటల్ వస్త్ర నిర్మాణాలు, సాంప్రదాయ హస్తకళల మధ్య కదులుతాయి, శిల్పకళ, ఫ్లూయిడ్ డ్రేపరీ, లేయరింగ్, ఉపరితల అలంకారాలు, ఓంబ్రే ప్రభావాలు మరియు రేఖాగణిత నమూనాలపై దృష్టి సారిస్తాయి. ఇతివృత్తాలు సహజ అంశాలు, థియేట్రికల్ వ్యక్తీకరణల ద్వారా ప్రభావితమవుతాయి, సృజనాత్మక ఆలోచనల పరిణామాన్ని సూచిస్తాయి.

# ఘనంగా బసవేశ్వరుని 891వ జయంతి వేడుకలు

కాప్రా,మేజర్ న్యూస్.. కాప్రా వీరశైవ సేవా సమాజం సంఘం ఆధ్వర్యంలో బసవేశ్వరుని 891వ జయంతి వేడుకలను మీర్పేట్ హెచ్ బి కాలనీ డివిజన్ పరిధిలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, మల్కాజ్గిరి పార్లమెంట్ నియోజకవర్గం అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి, కార్పొరేటర్ జెరిపోతుల ప్రభుదాస్, మాజీ కార్పొరేటర్ గుండారపు శ్రీనివాస్ రెడ్డి పాల్గొని బసవేశ్వరుని విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ కర్ణాటక రాష్ట్రం బీజాపూర్ లో జన్మించిన బసవేశ్వర స్వామి గొప్ప సంఘ సంస్కర్త అని కుల మత వర్గ వివక్షత ఉండకూడదని ఎన్నో పోరాటాలు చేసిన ఆ ఆదర్శపురుషుని జయంతి జరుపుకోవడం గర్వకారణంగా ఉందన్నారు . ఈ కార్యక్రమంలో వీరశైవ సేవా



సమాజం సంఘం అధ్యక్షులు బండయ్య గౌడ్, కార్యదర్శి పి.బాల రాజు, మాజీ కార్పొరేటర్ గొల్లూరి అంజయ్య, డివిజన్ సెక్రటరీ మధు ముదిరాజ్, బీఆర్ఎస్ నాయకులు ఉల్లెం బాలరాజు, గుమ్మడి జంపాల్ రెడ్డి, భూపతి అశోక్, సాయి కుమార్, వసంతరావు, బోదాసు రవి, శివాజీ, నవీన్ గౌడ్, పూస రమేష్,తదితరులు పాల్గొన్నారు.

# నరేంద్రమోడీని మరొకసారి ప్రధానమంత్రిగా చేద్దాం

## బౌద్ధనగర్ డివిజన్ అధ్యక్షులు హనుమంత్ ముదిరాజ్



సీతాఫలమండి, మేజర్ న్యూస్: తెలంగాణలో పార్లమెంట్ ఎన్నికలకు చివరి సమావేశంగా హైదరాబాద్ మహానగరంలో జరుగుతున్నటువంటి జనగర్జన మహాసభకు బౌద్ధనగర్ డివిజన్ నుండి వేలాదిమందిగా తరలి వెళ్లారు. ఈ కార్యక్రమానికి అత్యధిక సంఖ్యలో మహిళలు మరియు యువకులు ఉత్సాహంగా బైక్ ర్యాలీని డివిజన్ అధ్యక్షులు హనుమంతు ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ భారతదేశానికి నరేంద్రమోడీని మరొక్కసారి ప్రధానమంత్రిగా చేయుటకు భారతదేశం ప్రజలంతా కంకణబద్దులు అయి ఉన్నారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో డివిజన్ సహాయకులు మాదారం రమేష్, రవి ప్రసాద్ గౌడ్, దత్తు డివిజన్‌లోని వివిధ బూతు అధ్యక్ష కార్యదర్శులు కో ఆర్డినేటర్లు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# గుర్రం మురళి గౌడ్ ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ

జూబ్లీహిల్స్, మేజర్ న్యూస్: మాజీ కార్పొరేటర్, జుబ్లీహిల్స్ కంటెస్టెడ్ ఎమ్మెల్యే గుర్రం మురళి గౌడ్ ఆధ్వర్యంలో సికింద్రాబాద్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి దానం నాగేందర్ ని బలపరుస్తూ యూసుఫ్ గూడా డివిజన్లో భారీ బైక్ ర్యాలీని నిర్వహించారు. ఈ సందర్భంగా మురళి గౌడ్ మాట్లాడుతూ తెలంగాణ నుంచి అధిక సంఖ్యలో ఎంపీ సీట్లు గెలవడానికి కాంగ్రెస్ ప్రవేశపెట్టిన 6 గ్యారంటీలు లను ప్రజలు విశ్వసిస్తున్నారని, సోమవారం జరగబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ అధిక సీట్లు గెలిచి విజయం సాధిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ బైక్ ర్యాలీలో యువకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో కృష్ణానగర్ లేబర్ అడ్డ నుంచి ఏ బ్లాక్, బి బ్లాక్, హైలం కాలనీ, వెంకటగిరి నుంచి తిరిగి గణపతి కాంప్లెక్స్, గ్రీన్ బావార్చి హోటల్ వరకు జరిగింది.



# బీఆర్ఎస్ ముస్లీమ్ మైనార్టీ సమావేశం నేడు

ముషీరాబాద్ మేజర్ న్యూస్ :నేడు 11శనివారం రోజున మధ్యహ్నాము 3గం.లకు ముషీరా బాద్ కసిష్ ఫంక్షన్ హాల్ లో ముస్లిం మైనార్టీ మీటింగ్ ఏర్పాటు చేయడం జరిగింది ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా బీ ఆర్ ఎస్ పార్టీ కార్యనిర్వాక అధ్యక్షులు కల్వకుంట్ల తారక రామారావు ఈ సమావేశంలో పాల్గొని ప్రసంగిస్తారు సికింద్రాబాద్ పార్లమెంట్ అభ్యర్థి తిగుళ్ల పద్మారావు గౌడ్ ముషీరాబాద్ శాసనసభ్యులు ముఠా గోపాల్ ;జై యువసేన/ బీ ఆర్ ఎస్ నేత జయసింహ్ హాజరవుతారు. ఈమేరకు జయ సింహా ఓ ప్రకటనలో తెలిపారు.

# పావనీ ప్రచారం



గాంధీ నగర్ కార్పొరేటర్ ఏ.పావనీ వినయ్ కుమార్ బీజేపీ ఎంపీ అభ్యర్థి కిషన్ రెడ్డి గెలువు కోసం ప్రచారం చేసింది:ముషీరాబాద్ మేజర్ న్యూస్

# బీఆర్ఎస్ ప్రచారం



ముషీరాబాద్‌లో బీఆర్ఎస్ ప్రచారంలో సికింద్రాబాద్ నియోజకవర్గంలో ఎంపీగా టి.పద్మారావుగౌడ్‌ను గెలిపించాలని కోరుతూ బీఆర్ఎస్ సీనియర్ నేత పులిగిళ్ళ శ్రీధరాచారి విస్తృత ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నేతలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. -ముషీరాబాద్,మేజర్న్యూస్



కాప్రా, మేజర్ న్యూస్.. చర్లపల్లి డివిజన్ కార్పొరేటర్ బొంతు శ్రీదేవి యాదవ్ ఆధ్వర్యంలో శుక్రవారం కాంగ్రెస్ పార్టీ శ్రేణుల విస్తృత ప్రచారం నిర్వహించారు. ఈ ప్రచారం లో ఉప్పల్ నియోజకవర్గ ఇన్చార్జ్ మందముల పరమేశ్వర్ రెడ్డి పాల్గొని ఇంటింటికి తిరుగుతూ కాంగ్రెస్ పార్టీ కి ఓటు వేసి గెలిపించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు ధన్ పల్ రెడ్డి,సీత రామ్ రెడ్డి,డివిజన్ అధ్యక్ష కార్యదర్శులు: సింగిరెడ్డి వెంకట్ రెడ్డి ప్రభు గౌడ్,కాసుల పోచయ్య గౌడ్,బాల్ రెడ్డి,యాదగిరి,శ్రీకాంత్ యాదవ్,భాను చందర్, గోపాల్, కె వి ఎల్ రావు,వెంకటేష్ గౌడ్, ముస్టాక్,క్రాంతి, ఎస్ కె ఖదీర్,కరీం,సుజీత్ రెడ్డి,శ్రీనివాస్ గుప్తా,లింగం నాయక్,తదితరులు పాల్గొన్నారు.





పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో బిజెపి ఎంపీ అభ్యర్థి జి కిషన్ రెడ్డి రోడ్ షో కార్యక్రమంలో బిజెపి సికింద్రాబాద్ పార్లమెంట్ జాయింట్ కన్వీనర్ ఆలపాటి లక్ష్మి నారాయణ్ తో పాటు, బీజేపీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు, **జుబ్లీహిల్స్, మేజర్ న్యూస్**

## హామీలను విస్మరించిన కాంగ్రెస్ పార్టీకి ఓటు ఎందుకు వేయాలి : ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ





శేరిలింగంపల్లి,మేజర్ న్యూస్ : అరచేతిలో వైకుంఠం చూపించి అధికారంలోకి వచ్చిన తర్వాత హామీలను విస్మరించిన కాంగ్రెస్ పార్టీకి ఓటు ఎందుకు వేయాలని శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ అన్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ ఎంపీ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్ గెలుపు మద్దతుకై మాదాపూర్ డివిజన్ పరిధిలోని అయ్యప్ప సొసైటీ కాలనీ వాసులతో శుక్రవారం నిర్వహించిన ఆత్మీయ సమావేశంలో ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చేవెళ్ల పార్లమెంట్ బీఆర్ఎస్ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని పిలుపు నిచ్చారు. బీసీలకు న్యాయం జరిగిందంటే బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ వల్లనే అన్నారు. చేతి వృాఎత్తులు, కుల వృాఎత్తులకు జీవం పోసింది కేసీఆర్ అన్నారు. ఇచ్చిన గ్యారంటీలు ఎందుకు అమలు చేయలేదో కాంగ్రెస్ నాయకులను ప్రజలు నిలదీయాలని తెలిపారు. బీజేపీకి ఓట్లు వేస్తే అంతా ప్రైవేట్ పరం చేస్తారని, సంపన్న వర్గాలకు బీజేపీ దేశ సంపదను దార దత్తం చేయబోతుందని చెప్పారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన ఐదు నెలల్లో కరెంటు అదో గతి అయ్యిందని తెలిపారు. బీసీ బిడ్డ కాసాని జ్ఞానేశ్వర్‌ను భారీ మెజార్టీతో గెలిపించుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్లు, మాజీ కౌన్సిలర్లు, బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, వార్డ్ మెంబర్లు, ఏరియా కమిటీ మెంబర్లు, బస్తి కమిటీ మెంబర్లు, ఉద్యమకారులు, బీఆర్ఎస్ పార్టీ అనుబంధ సంఘాల ప్రతినిధులు, బీఆర్ఎస్ పార్టీ శ్రేయోభిలాషులు, బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## వెగా శ్రీ గోల్డ్ అండ్ డైమండ్స్ అక్షయ తృతీయ ప్రత్యేక ఆభరణాల ప్రదర్శన



సోమాజిగూడ/మేజర్ న్యూస్:అక్షయ తృతీయ సందర్భంగా వేగా శ్రీ గోల్డ్ అభరణాల సంస్థ వినియోగదారుల కోసం ప్రత్యేక ఆఫర్లను ప్రకటించింది. ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ పోల్కి జ్వెల్లర్ అభరణ ప్రీయుల కోసం ప్రత్యేక ఆఫర్లను ప్రకటిస్తున్నట్లు తెలిపారు. తమ వినియోగదారుల కోసం గోల్డ్ కాయిన్ బొనాంజా పేరుతో 2 లక్షల మరియు పైన 2 లక్షల కొనుగోలకు ఒక 1 గ్రాము గోల్డ్ కాయిన్ ఉచితంగా అందిస్తున్నట్లు తెలిపారు. ఈ ఆఫర్ 9వ నుండి 15వ వరకు మాత్రమే కొనసాగుతుందని, ప్రత్యేక ఆఫర్లను సొంతం చేసుకునేందుకు గాను కొన్ని నిభందనలు వున్నాయని వారు తెలిపారు.

## ఘనంగా పంగా శ్రీనివాసరావు జన్మదిన వేడుక



నిజాంపేట్ మేజర్ న్యూస్ : కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొలన్ శ్రీనివాస్ రెడ్డికి అత్యంత సన్నిహితులు పంగా శ్రీనివాసరావు శుక్రవారం పుట్టినరోజు సందర్భంగా కొలన్ శ్రీనివాస్ రెడ్డి సమక్షంలో ఘనంగా జన్మదిన వేడుకలు నిర్వహించారు. పార్టీ శ్రేణులు అభిమానుల మధ్య కేక్ కట్ చేసి పలువురు శాలువాలతో బొకేలతో సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా కొలన్ శ్రీనివాస్ రెడ్డి పంగా శ్రీనివాసరావును శాలువాతో సత్కరించి, పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. ముందు ముందు ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో జరుపుకోవాలని, ఆ భగవంతుడి ఆశీస్సులతో ఆయురారోగ్యాలతో అష్టైశ్వర్యాలతో వర్ధిల్లాలని కోలన్ శ్రీనివాస్ రెడ్డి ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఫణి, ప్రసాద్, ఏలూరి సత్య (నాని), మౌళేశ్వర రావు, వర్మ రాజు, ప్రశాంత్ రెడ్డి, ఆది రెడ్డి, కృాఎష్ణంరాజు, మమిళ్లపల్లి శ్రీనివాస్ (పండు), నరసింహ యాదవ్, ప్రేమ్ కుమార్, శ్రీనాథ్, డి. వి. ఎస్.ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# విటల్వాడీలో కాంగ్రెస్ నాయకుల ప్రచార జోరు.

### తల పాగాలు ధరించి ప్రచారానికి హుషారు తెచ్చిన కార్పొరేటర్ దంపతులు

హిమాయత్ నగర్ , మేజర్ న్యూస్ : చెయ్యి గుర్తుకు ఓటేసి సికింద్రాబాద్ పార్లమెంట్ అభ్యర్థి దానం నాగేందర్ ను గెలిపించాలని కార్పొరేటర్ గడ్డం మహాలక్ష్మి ,సీనియర్ నాయకులు జి.రామన్ గౌడ్ లు ప్రచారం నిర్వహించారు. శుక్రవారం విటల్ వాడి బస్తీలో నాయకులు ,కార్యకర్తలతో కలిసి నెత్తికి తలపాగాలు ధరించి జోరుగా, హుషారుగా ప్రచారం నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీకి సంబంధించిన కరపత్రాలను పంచుతూ... గడపగడపకు వెళ్లి ఓటర్లను నాగేందర్ ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని అభ్యర్థించారు. పేద ప్రజల ప్రభుత్వం ,ఆరు గ్యారెంటీలను అమలు చేస్తున్న కాంగ్రెస్ పార్టీకి తాము ఓటు వేస్తామని ఓటర్లు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... దానం నాగేందర్ పేద ప్రజల మనిషి, ఓటమి ఎరుగని నాయకుడని చెప్పారు. నాగేందర్ గెలిస్తే డివిజన్లో అభివృాఎద్ధి చెరవేగంతో జరుగుతుందని అన్నారు. 13న జరిగే పోలింగ్లో ఓటు హక్కు ఉన్న ప్రతి ఒక్కరూ పోలింగ్ బూత్ కి వెళ్లి చేతి గుర్తుకు ఓటు వేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ,బూత్ సభ్యులు మరియు అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



## మహిళా ఎంపీ అభ్యర్థిని ప్రోత్సహించి, పార్లమెంటుకు పంపండి : అల్కా లాంబా



కొంపల్లి మేజర్ న్యూస్ : మల్కాజిగిరి పార్లమెంటు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పట్నం సునీత మహేందర్ రెడ్డిని అధిక మెజారిటీతో పార్లమెంటుకు పంపాలని, ఈ పార్లమెంటు ఎన్నికల్లో హస్తం గుర్తుకు ఓటు వేసి మహిళా అభ్యర్థిని ప్రోత్సహించాలని ఆల్ ఇండియా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు అల్కా లాంబా ప్రజలకు విజ్ఞప్తి చేశారు. శుక్రవారం మల్కాజ్ గిరి పార్లమెంట్ ఎన్నికల కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పట్నం సునీత మహేందర్ రెడ్డి గెలుపును కాంక్షిస్తూ వారికి మద్దతుగా కొంపల్లి కేవీఆర్ కన్వెన్షన్ లో ఏర్పాటు చేసిన మల్కాజ్ గిరి పార్లమెంట్ నారీ న్యాయ్ సమ్మేళనంలో ఆల్ ఇండియా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు అల్కా లాంబా ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ఐదు గ్యారెంటీలలో ఒకటైన నారీ న్యాయంలో భాగంగా ప్రధానంగా 5 అవి మహాలక్ష్మి, సగం జనాభా, సంపూర్ణ హక్కులు, మహిళా శక్తికి గౌరవం, అధికార మైత్రి, సావిత్రి భాయ్ ఫూలే హాస్టల్స్ వంటి వాటిని వివరించడం జరిగింది. అదే విధంగా మల్కాజ్ గిరి పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి పట్నం సునీత మహేందర్ రెడ్డి గెలుపుకు మనందరం కృాఎషి చేయాలని, రాబోయే ఎన్నికల్లో హస్తం గుర్తుపై ఓటు వేసి సునితమ్మ ను భారీ మెజారిటీతో గెలిపించుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు సునీత రావు, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు హరివర్ధన్ రెడ్డి, రజనోళ్ళ లక్ష్మి, కుత్బుల్లాపూర్ కాంగ్రెస్ ఇన్చార్జి కోలన్ హనుమంత్ రెడ్డి, ఏఐసీసీ కుత్బుల్లాపూర్ పార్లమెంట్ ఎన్నికల అబ్జర్వర్ జ్యోతి మణి, కుత్బుల్లాపూర్ కో ఆర్డినేటర్ బంద్రు శోభారాణి, మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్, టిపీసీసీ ప్రధాన కార్యదర్శిలు నర్సారెడ్డి భూపతి రెడ్డి, జ్యోత్స్న శివా రెడ్డి, పున్నా రెడ్డి, మేయర్ కోలన్ నీలా గోపాల్ రెడ్డి, మహిళా ప్రజాప్రతినిధులు, కార్పొరేటర్ రాజేశ్వరీ చౌదరీ, కో ఆప్షన్ సభ్యురాలు వాణి స్టీఫెన్ పాల్, సీనియర్ మహిళా నాయకురాలు సబిత జలంధర్ రెడ్డి, మహిళా అధ్యక్షురాలు ఇందిరా, వైస్ గిరిజ కుమారి, జనరల్ సెక్రెటరీ యశోద, ముఖ్య నాయకురాళ్ళు, మేడ్చల్ మల్కాజ్ గిరి, కుత్బుల్లాపూర్ మహిళా అధ్యక్షులు, ఉపాధ్యక్షులు, జనరల్ సెక్రెటరీలు, అనుబంధ కమిటీల సభ్యులు, సీనియర్ మహిళా నాయకురాల్లు,యువ నాయకురాల్లు, మహిళా కార్యకర్తలు, అభిమానులు, అధిక సంఖ్యలో పాల్గొన్నారు



సంతోషం :బండారు విజయ లక్ష్మి ఇచ్చిన తన కూతురి ఫోటో పై పీ ఎమ్ మోడీ ఆటోగ్రాఫ్ చేసాడు.:ముషీరాబాద్ మేజర్ న్యూస్



జుబ్లీహిల్స్, మేజర్ న్యూస్: జూబ్లీహిల్స్ నియోజకవర్గంలోని సికింద్రాబాద్ కాంగ్రెస్ అభ్యర్థి దానం నాగేందర్ కి మద్దతుగా జూబ్లీహిల్స్ నియోజకవర్గ ఇంఛార్, జుబ్లీహిల్స్ కంటెస్టెడ్ ఎంఎల్ఏ వి.నవీన్ యాదవ్ ఇంటి ఇంటికి వెళ్లి ప్రచారం చేశారు. ఈ సందర్భంగా కరపత్రాలు పంచారు. అనంతరం నవీన్ యాదవ్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారెంటీలు వల్ల ప్రజల్లో చాలా ఆనందం వ్యక్తం చేస్తున్నారని, తమ ఓటు కాంగ్రెస్ పార్టీకే అని ముక్తకంఠంతో చెప్తున్నారని చెప్పారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు గొంటి సాయనాథ్ యాదవ్, రవి, విక్రమ్, శివ, ఆనంద్, సత్తి తదితరులు పాల్గొన్నారు....

## అభివృద్ధిని వివరిస్తూ.. ఓటు అభ్యర్థిస్తూ బిఆర్ఎస్ ముమ్మర ప్రచారం

కొంపల్లి మేజర్ న్యూస్ : రాష్ట్రంలో పార్లమెంటు ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా బిఆర్ఎస్ పార్టీ సభ్యులు ముమ్మరంగా ఇంటింటికి ప్రచారాన్ని నిర్వహిస్తున్నారు. ఒకవైపు ప్రభుత్వ వైఫల్యాలను ప్రజలకు వివరిస్తూ మరో వైపు గతంలో తాము చేసిన అభివృాఎద్ధిని వివరిస్తూ, పార్టీ అధికారంలోకి వస్తే జరిగే అభివృాఎద్ధిని ప్రజలకు తెలియజేస్తూ ముందుకు వెళ్తున్నారు. శుక్రవారం మల్కాజిగిరి పార్లమెంట్ బిఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డికి మద్దతుగా గ్రామాల్లో నాయకులు, కార్యకర్తలను సమాయత్తం చేస్తూ ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు కార్యాలయంలో దుందిగల్ మున్సిపాలిటీకి చెందిన మల్లంపేట్, భౌరంపేట్ కౌన్సిలర్లు, ముఖ్య నాయకులు, కార్యకర్తలతో ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు, ఎమ్మెల్యే కేపీ. వివేకానంద ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించారు. మే 13 పోలింగ్ రోజు పోలింగ్ బూత్ లలో తీసుకోవలసిన చర్యలను బూత్ ఇన్చార్జులు, ఏజెంట్లకు వివరించారు. అనంతరం గాగిల్లాపూర్, దుండిగల్ గ్రామాలలో



పర్యటించి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. అదేవిధంగా మేడ్చల్ జిల్లా బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో బహదూర్ పల్లి, డి పోచంపల్లి వార్డు కౌన్సిలర్లు, ముఖ్య నాయకులు, కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు, ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్‌కు మద్దతు తెలిపిన తెలంగాణ బ్రాహ్మణ సంఘాల ఐక్యవేదిక



హిమాయత్ నగర్ , మేజర్ న్యూస్ : గతంలో కాంగ్రెస్ పార్టీ పాలనలోనే బ్రాహ్మణ వర్గాలకు న్యాయం జరిగినందున,రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ కి సంపూర్ణం మద్దతు తెలువుతున్నామని తెలంగాణ బ్రాహ్మణ సంఘాల ఐక్యవేదిక నేతలు ప్రకటించారు . ఈ మేరకు శుక్రవారం హైదర్గూడా ఎన్ఎస్ఎస్ భవనంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆల్ ఇండియా బ్రాహ్మణ ఫెడరేషన్ కార్యదర్శి తులసి శ్రీనివాస్ మాట్లాడారు... బ్రాహ్మణులను ముఖ్య మంత్రులు, ప్రధాన మంత్రులు, ఎమ్మెల్సీలను చేసిన ఘనత కాంగ్రెస్ పార్టీకి ఉందని అన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో పివి నరసింహారావు ,ఉండవల్లి అరుణ్ కుమార్ లాంటి నేతలు కాంగ్రెస్ ప్రభుత్వంలో ముఖ్యపాత్ర పోషించారని తెలిపారు. తాము ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని ఇటీవల కలిసిన నేపథ్యంలో బ్రాహ్మణుల పరిషత్ ని ఏర్పాటు చేసి రూ.100 కోట్లు కేటాయిస్తానని హామీ ఇచ్చారని అన్నారు. బ్రాహ్మణ సమస్యల పరిష్కారానికి తన వంతుగా సహకారం అందిస్తానని హామీ ఇచ్చినట్లు తెలిపారు. ఎన్నికల్లో బ్రాహ్మణులంతా కాంగ్రెస్ పార్టీ మద్దతుగా నిలబడాలని వారు కోరారు. తెలంగాణలో భవిష్యత్తులో జరిగే ఎన్నికల్లో బ్రాహ్మణులకు సముచితస్థానం కల్పిస్తానని రేవంత్ తెలిపినట్లుగా చెప్పారు. కనుక బ్రాహ్మణులు అంతా రాహుల్ గాంధీని ప్రధాని చేసేందుకు అండగా నిలవాలని వారు కోరారు. ఈ సమావేశంలో శ్రీ వైష్ణవ సేవా సంఘం తెలంగాణ అధ్యక్షులు ఎస్టి శ్రీనివాస్, గౌరవ సలహాదారులు రత్న వాచార్యులు ,జంట నగరాల తెలంగాణ బ్రాహ్మణ సంఘం మాజీ వర్కింగ్ ప్రెసిడెంట్ వార ణాసి వంశీ, ఆల్ ఇండియా బ్రాహ్మణ ఫెడరేషన్ కార్యవర్గ సభ్యులు సత్యనారా యణ మూర్తి, వైష్ణవ సంఘం సలహాదారులు కేఆర్ చారి తదితరులు పాల్గొన్నారు.

## మాదిగలకు పదవుల్లో అన్యాయం చేయొద్దు

### తెలంగాణ మాదిగలు – ఉప కులాల ఐక్యవేదిక నేతల విజ్ఞప్తి



హిమాయత్ నగర్ , మేజర్ న్యూస్ : మాదిగలకు పార్లమెంటు ఎన్నికల్లో అన్యాయం జరిగిన నేపథ్యంలో రానున్న పదవుల పంపకాల్లో మాదిగలకు అగ్ర పీట వేయాలని తెలంగాణ మాదిగలు – మాదిగ ఉపకులాల ఐక్యవేదిక నేతలు డిమాండ్ చేశారు. ఈ మేరకు శుక్రవారం హైదర్గూడా ఎన్ఎస్ఎస్ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు... తెలంగాణ సాధనలో మాదిగలు ముందు వరుసలో ఉంటారని అన్నారు. తాము సాధించి ఇచ్చిన తెలంగాణలో అసెంబ్లీ, పార్లమెంట్ టికెట్ల విషయంలో తీవ్ర అన్యాయం జరుగుతుందని ఆవేదన చెందారు. ప్రస్తుత పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ తమ జాతికి తీవ్ర మనోవేదనను మిగిల్చిందని చెప్పారు. కనుక రానున్న రోజుల్లో తమ జనాభా దామాషా ప్రకారం మంత్రులు, రాజ్యసభ, ఎమ్మెల్సీ, నామినేటెడ్ పదవుల్లో తమకు న్యాయం చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి విజ్ఞప్తి చేశారు. ఈ విషయాన్ని పార్లమెంటు ఎన్నికలకు ముందే ముఖ్యమంత్రి ప్రకటించాలని డిమాండ్ చేశారు. తమ జాతి ప్రగతి కోసం ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి మద్దతు ప్రకటిస్తున్నామని పేర్కొన్నారు. ఈ సమావేశంలో దళిత హక్కుల పోరాట సమితి చైర్మన్ రేణుగుంట్ల ఎల్లయ్య మాదగ, మాదిగ ఉపకులాల జాతీయ అధ్యక్షులు బైరి వెంకటేశం, బుడగ జంగాల జేఏసీ చైర్మన్ తూర్పాటి హనుమంతు, బీఎస్పీ సీనియర్ నాయకులు యాక స్వామి మాదిగ, దళిత ఉద్యమ సీనియర్ నాయకులు గడిపే నాగయ్య మాదిగ తదితరులు పాల్గొన్నారు.

## రాజ్యాంగం, ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం ఇండియా కూటమిని గెలిపించాలి.

- ఢిల్లీ సీఎం కేజ్రీవాల్ జైలు నుండి విడుదల ప్రజాస్వామ్య మనుగడకు నిదర్శనం
- మోదీ నియంతృత్వాన్ని కూలదోసి ఇండియా కూటమిని గెలిపించండి
- ఆమ్ ఆద్మీ పార్టీ తెలంగాణ రాష్ట్ర కన్వీనర్ డాక్టర్ దిడ్డి సుధాకర్ విజ్ఞప్తి

హిమాయత్ నగర్ , మేజర్ న్యూస్ : రాజ్యాంగం, ప్రజాస్వామ్యం, లౌకికవాదం రక్షణకై మోదీ నియంతృఎత్వ వారసత్వాన్ని కూలదోసి 'ఇండియా' కూటమిని గెలిపించాలని ఆమ్ ఆద్మీ పార్టీ తెలంగాణ రాష్ట్ర కన్వీనర్ డాక్టర్ దిడ్డి సుధాకర్ విజ్ఞప్తి చేసారు. మతతత్వ ఫాసిస్ట్ పాలన ఏర్పాటుకు ప్రజాస్వామ్య విలువలను ధ్వంసం చేసేందుకు మోదీ ప్రభుత్వం నడుం బిగించిందని అన్నారు. ఎన్నికల ప్రచార సమయంలో బీజేపీ పెద్ద ఎత్తున వాగ్దానాలు చేసి, అవి నెరవేర్చకుండా ప్రజల దృఎష్టిని మరల్చడానికి హిందూ మతాన్ని రాజకీయంగా వాడుకుంటుందని ఆరోపించారు. ప్రజాస్వామ్యం ప్రమాదంలో పడినప్పుడల్లా సుప్రీంకోర్టు కీలక పాత్ర పోషిస్తుందని, కేజ్రీవాల్‌కు సుప్రీం కోర్టు మధ్యంతర బెయిల్‌పై మంజూరు చేయడం ప్రజాస్వామ్య మనుగడకు నిదర్శనం అని, తెలిపారు. లిబర్టీ లోనీ ఆప్ రాష్ట్ర కార్యాలయంలో జరిగిన విలేఖరుల సమావేశంలో జైలుకు సమాధానం ఓటుతో – ఇండియా కూటమి అభ్యర్థులను గెలిపించండి అని ఆప్ పార్టీ రూపొందించిన వాల్ పోస్టర్ ను రాష్ట్ర నేతలతోకలసి డాక్టర్ దిడ్డి సుధాకర్ విడుదల చేసారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ... కేంద్రంలో గత 10 సంవత్సరాల బీజేపీ పాలనలో హక్కుల ఉల్లంఘనలు అధికంగా జరిగాయని చెప్పారు. పార్లమెంట్ లో ప్రతిపక్ష ఎంపీలు ప్రశ్నిస్తే నిరంతర సస్పెన్షన్ లు, బయట రాజ్యాంగ పదవుల్లో కొనసాగుతున్న ప్రతిపక్ష నేతలు ప్రశ్నిస్తే కల్పిత కేసులు పెట్టి ఏకపక్షంగా జైలుకు పంపుతున్నారని ధ్వజమెత్తారు. భారతదేశం ఇప్పటికే నియంతృఎత్వ మార్గంలో పయనిస్తోందని, మోదీకి వ్యతిరేకంగా మాట్లాడిన ఎవరైనా కటకటాల వెనక్కి నెట్టబడుతున్నారని



గుర్తు చేశారు. మోదీ ప్రభుత్వం అరవింద్ కేజ్రీవాల్‌ను జైల్లో పెట్టిందని, కేజ్రీవాల్ విద్య, ఆరోగ్య రంగాల్లో మంచి కృఎషి చేసి నా, మోదీకి వ్యతిరేకంగా మాట్లాడినందునకే ఆయనను జైల్లో పెట్టారని పేర్కొన్నారు. ప్రశ్నించే ప్రతిపక్షం లేకుండా చేసి దేశంలో నియంతృఎత్వాన్ని తీసుకురావాలని మోదీ ప్రయత్నిస్తున్నారని దీన్నిబట్టి అర్థమవుతోందని అన్నారు. రాజ్యాంగాన్ని, ప్రజాస్వామ్యాన్ని కాపాడేందుకు ప్రజలు ఏకమై మోదీ నియంతృఎత్వాన్ని అంతం చేసి రాజ్యాంగాన్ని, ప్రజాస్వామ్యాన్ని రక్షించే 'ఇండియా కూటమి' గెలిపించాలని అయన కోరారు. ఈ సమావేశంలో అప్ తెలంగాణ రాష్ట్ర కోర్ కమిటీ సభ్యులు బుర్ర రాము గౌడ్, మహిళా విభాగం అధ్యక్షురాలు హేమ జిల్లోజు, ప్రధాన కార్యదర్శి నర్సింగ్ యమునా గౌడ్, డాక్టర్స్ విభాగం కన్వీనర్ డా. లక్ష్య నాయుడు, దివ్యంగా విభాగం కన్వీనర్ దర్శనం రమేష్, నేతలు కొడంగల్ శ్రీనివాస్, అజామ్ బైగ్ తదితరులు పాల్గొన్నారు.

## బసవేశ్వర జయంతి సందర్భంగా మజ్జిగ చలివేంద్రం




కాప్రా ,మేజర్ న్యూస్..మహాత్మా బసవేశ్వర 891వ జయంతి సందర్భంగా కాప్రా వీరశైవ సమాజం, యువ కార్యవర్గ సభ్యుల ఆధ్వర్యంలో శుక్రవారం ఈసీఐఎల్ చౌరస్తా లో మజ్జిగ, పులిహోర ప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమానికి. మాజీ కార్పొరేటర్లు సింగిరెడ్డి ధనపాల్ రెడ్డి, కొత్త రామారావు, పజ్జురి పావని మణిపాల్ రెడ్డి, నాయకులు కొత్త అంజిరెడ్డి రాఘవరెడ్డి పెద్ది నాగరాజు గుప్తా లు హాజరై బసవేశ్వరుని విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో శైవ సమాజం సభ్యులు యావపురం విశ్వనాథం, గంగా ఈశ్వరయ్య, ఎంఈఓ శశికుమార్, బండే గౌడ, కొప్పునూరు రాజేశ్వర్, యావపురం రవి, భీమ్ శంకర్, జ్ఞానేశ్వర్ కత్తి శివానంద, మస్కరి శివ, శంభు లింగం, మటమ్ శివ తదితరులు హాజరయ్యారు.

## ఎమ్మెల్సీ డా. బల్మూర్ వెంకట్ కు శుభాకాంక్షలు తెలిపిన డాక్టర్ రాజీవ్



హిమాయత్ నగర్ , మేజర్ న్యూస్ : ఎమ్మెల్సీ డాక్టర్ బల్మూర్ వెంకట్ ను కోటి లోని తెలంగాణ రాష్ట్ర మెడికల్ కౌన్సిల్ లో డాక్టర్ రాజీవ్ శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిసి బొకేతో శుభాకాంక్షలు తెలిపారు. కరీంనగర్ లోని చల్ మేడ మెడికల్ కళాశాల నుంచి బల్మూరి వెంకట్ 2021లో ఎంబిబిఎస్, 2022లో హౌస్ సర్జన్ లను పూర్తిచేసుకుని శుక్రవారం మెడికల్ కౌన్సిల్లో డిస్టర్బ్ చేసుకునేందుకు వచ్చారు. ఈ సందర్భంగా డాక్టర్ల సమస్యలపై పోరాడుతున్న యువ నాయకుడు డాక్టర్ రాజీవ్, యువ ఎమ్మెల్సీ నీ కలిశారు. రిజిస్ట్రేషన్ పూర్తయ్యేంతవరకు డాక్టర్ రాజీవ్ ఎమ్మెల్సీ పక్కనే ఉన్నారు. అనంతరం డాక్టర్ల సమస్యలు ,కాంగ్రెస్ పాలన పరిస్థితి, పథకాలు, రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ జయాపజయాలు గురించి చర్చించారు.

## ఆర్కిటెక్చర్ చివరి ఏడాది విద్యార్థులకు వీడ్కోలు





హైదరాబాద్,మేజర్ న్యూస్ ప్రతినిధి: గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం, హైదరాబాద్ లోని స్కూల్ ఆఫ్ ఆర్కిటెక్చర్ (రెండో బ్యాచ్) చివరి ఏడాది విద్యార్థులకు శుక్రవారం హృఎదయపూర్వక వీడ్కోలు కార్యక్రమాన్ని నిర్వహించారు. జూనియర్ విద్యార్థులు నిర్వహించిన ఈ కార్యక్రమంలో, గడచిన ఐదేళ్ల జ్ఞాపకాలను గుర్తుచేసుకోవడంతో పాటు, ఇతరులతో కలిసి గడిపిన మధుర స్మృఎతులను మననం చేసుకునేందుకు తోడ్పడింది. అంతేగాక, పట్టభద్రులైన వారి భవిష్యత్తు ప్రయత్నాలకు శుభాభినందలతో పాటు నుంచి నిపుణులుగా రాణించాలనే ఆకాంక్షలకు శ్రీకారం చుట్టేలా సాగింది. వీడ్కోలు వేడుక ఆసాంతం భావోద్వేగం, గద్వాల సమ్మేళనంగా కొనసాగింది. సీనియర్లు తమ అనుభవాలను, స్కూల్ ఆఫ్ ఆర్కిటెక్చర్ లో వారి సమయం,కొన్ని చమత్కారమైన సంఘటనలను పంచుకోవడానికి వేదికపైకి వచ్చారు. విద్యార్థులు తమ గత ఐదేళ్లను తలచుకుంటూ, జ్ఞాపకాలను ఒకరికొకరు పంచుకున్నప్పుడు: నవ్వులు. వెల్లువిరియడంతో పాటు కొన్ని సందర్భాలలో భావోద్వేగాలు కూడా పెల్లుబికాయి. తమ ఆర్కిటెక్చర్ కమ్యూనిటీతో 2024 బ్యాచ్ గ్రాడ్యుయేట్ లు అనుభవాలను పంచుకోవడానికి అవకాశాన్ని ఇచ్చినందుకు కృఎతజ్ఞతలు తెలియజేయడంతో ఈ వీడ్కోలు కార్యక్రమం ముగిసింది. ఇది ఆయా విద్యార్థుల చేదు, తీసి జ్ఞాపకాలను పంచుకోవడానికి, పట్టభద్రులకు ఉజ్వల భవిష్యత్తుతో పాటు, నుంచి నిపుణులుగా స్థిరపడాలన్న వారి ప్రయత్నాలు సఫలం కావాలని ఆకాంక్షించింది.

## వినూత్న రీతిలో కొండా సంగీతా రెడ్డి ప్రచారం



హైదరాబాద్, 10 మే 2024: చేవెళ్ల బీజేపీ అభ్యర్థి కొండా విశ్వేశ్వర్ రెడ్డి గారి సతీమణి కొండా సంగీతా రెడ్డి వినూత్న రీతిలో ప్రచారాన్ని నిర్వహిస్తున్నారు. మహేశ్వరం నియోజకవర్గంలోని తుక్కుగూడ తండాలో ఎన్నికల ప్రచారం నిర్వహించిన ఆమె.. స్థానిక లంబాడా మహిళల వస్త్రాలను ధరించి వారితో మమేకమయ్యారు. ఈ సందర్భంగా కొండా సంగీతా రెడ్డి మాట్లాడుతూ మరోసారి నరేంద్ర మోదీని ప్రధానమంత్రిని చేయడానికి యావత్ దేశం మొత్తం సిద్ధమైందని అన్నారు. కేంద్ర ప్రభుత్వ పథకాలు రాష్ట్రంలో అమలు చేయకపోవడం వల్ల స్థానిక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని ఆమె తెలిపారు. వచ్చే ఎన్నికల్లో కొండా విశ్వేశ్వర్ రెడ్డిని గెలిపించడం ద్వారా కేంద్ర ప్రభుత్వ నిధులతో చేవెళ్లను అభివృఎద్ధి పథంలో నడిపించొచ్చని కొండా సంగీతా రెడ్డి సూచించారు. ఈ ప్రచారంలో మహేశ్వరం నియోజకవర్గ బీజేపీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో మహిళలు, యువకులు పాల్గొన్నారు.

## బసవ జయంతి



ముషీరాబాద్ మేజర్ న్యూస్ :వీరశైవ లింగయత్ సమాజం ముషీరాబాద్ ఆధ్వర్యంలో శ్రీ శ్రీ శ్రీ విశ్వగురువు మహాత్మ బసవేశ్వర జయంతి వేడుకలు ముషీరాబాద్ ఎక్స్ రోడ్ లో నిర్వహించడం జరిగింది కార్యక్రమం లో సమాజం అధ్యక్షులు విశ్వేశ్వరయ్య ముషీరాబాద్ సమాజం అధ్యక్షులు మటిక గౌరీ శంకర్ ప్రధాన కార్యదర్శి కోట్టిడి వీరేందర్ ఉపాధ్యక్షులు కళ్యాణ్ శివ కుమార్ దేశెట్టి మల్లేష్ , కోశాధికారి మహదేవుని అశోక్, కార్యదర్శి బొలిశెట్టి వీరేశం, కమిటీ సభ్యులు రాజేశ్వరి,నవీన్, మరియు ముఖ్య అతిథులుగా విచ్చేసిన ఎడ్ల హరిబాబు యాదవ్, ముఠా జయసింహ, పాల్గొన్నారు శివ ముదిరాజ్, పాల్గొన్నారు

# ఓట్ల కోసమే ఈటల బిసి నినాదం

## వికలాంగుల కార్పోరేషన్ సహకార సంస్థ చైర్మన్ ముత్తినేని వీరయ్య



వనస్థలిపురం,మేజర్న్యూస్ఃపార్లమెంట్ ఎన్నికలలో భాగంగా మల్కాజ్‌గిరి బిజెపి అభ్యర్ధి ఈటెల రాజేందర్ ఓట్ల కోసమే బిసి నినాదాన్ని ఎత్తుకున్నారని వికలాంగుల కార్పోరేషన్ సహకార సంస్థ చైర్మన్ ముత్తినేని వీరయ్య అన్నారు. వనస్థలిపురంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ బిసి, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీలకు పెద్ద పీట వేసిన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన వంద రోజుల్లోనే వికలాంగుల కార్పోరేషన్ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. వికలాంగుల హక్కుల రద్దుకు ప్రయత్నం చేసిన బిజెపి ప్రభుత్వానికి బుద్దిచెప్పాల్సిన అవసరం ఉందన్నారు. వికలాంగుల హక్కులు, బిసి వసతి గృహాలలో చదువుకున్నానని చెప్పుకునే ఈటేల రాజేందర్ ఏనాడు వసతి గృహాల సమస్యలు పరిష్కరించలేదన్నారు. బిసి ముసుగులో ఉన్న ఈటెల రాజేందర్ కు ఓట్ల రూపంలో బుద్దిచెప్పాలని ఆయన కోరారు. వికలాంగులకు విద్య, ఉద్యోగ, రిజర్వేషన్ లు కల్పించిన కాంగ్రెస్ పార్టీని రాబోయే ఎన్నికల్లో ఆదరించాలని, అందులో భాగంగా మల్కాజ్‌గిరి కాంగ్రెస్ పార్టీ అభ్యర్ధి పట్నం సునీత మహేందర్‌రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించుకుంటామని ఈ సందర్భంగా వీరయ్య తెలిపారు. కేంద్ర సర్వీసుల్లో దివ్యాంగులు పనికిరారని, మానసిక మతి స్థిమితం కోల్పోయిన భాజపాకు బుద్ది చెప్తామన్నారు. మోదీ ప్రభుత్వాన్ని బాజపాను ఈ ఎన్నికల్లో తరిమి కొట్టాలని ఆయన పిలుపునిచ్చారు. ఐదు గ్యారంటీలను ప్రకటించిన కాంగ్రెస్ పార్టీని గెలిపించుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# మంద కృష్ణ మాదిగను మందకృష్ణ శాస్త్రిగా గుర్తిస్తున్నాం.

## ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బోయిని ఎల్లేష్ మాదిగ

హిమాయత్ నగర్ , మేజర్ న్యూస్ : మనువాద బిజెపికి మద్దతు తెలుపుతూ అంబేద్కర్ అందించిన ఉద్యమ స్ఫూర్తిగా ద్రోహం చేస్తున్న మందకృష్ణ మాదిగను మందకృష్ణ శాస్త్రిగా గుర్తిస్తున్నట్లు మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి రాష్ట్ర కమిటీ నేతలు వెల్లడించారు. ఈ మేరకు శుక్రవారం బషీర్బాగ్, జగ్జీవన్ రావు విగ్రహం నుండి ట్యాంక్ బండ్ అంబేద్కర్ విగ్రహం వరకు ర్యాలీని నిర్వహించారు. అనంతరం వారు అంబేద్కర్ కు వినతి పత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా ఎంఆర్పిఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బోయినీ మల్లేష్ మాదిగ మాట్లాడుతూ.. రాజ్యాంగాన్ని మారుస్తామని చెబుతున్న మనువాదుల పార్టీలో చేరి మాదిగ సమాజానికి చెడ్డపేరు చేస్తున్న మందకృష్ణ మాదిగ ,జాతికి క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. అంబేద్కర్ రచించిన రాజ్యాంగము ద్వారా విద్యా ,ఉద్యోగ ,ఆర్థిక, రాజకీయ రంగాలలో రాణిస్తున్న మాదిగలు బిజెపి చర్యలతో భవిష్యత్తు అంధకారంగా మారే అవకాశం ఉందని వెల్లడించారు. బిజెపి, ఆర్ఎస్ఎస్, మనువాద పార్టీలకు అమ్ముడుపోయిన మందకృష్ణ మాదిగను మనువాదులకు దత్తత ఇచ్చేశామని చెప్పారు. ఈయనకు మాదిగలకు ఎటువంటి సంబంధం లేదని పేర్కొన్నారు. తమంత రాజ్యాంగ పరిరక్షణకై



అంబేద్కర్ స్ఫూర్తితో ముందుకు వెళ్తామని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షురాలు జంబుల, రాష్ట్ర కార్యదర్శి సుఖశాల సంపత్ మాదిగ, గ్రేటర్ హైదరాబాద్ ఇన్చార్జ్ గదిపాగ అమరేందర్ మాదిగ, రాష్ట్ర కమిటీ సభ్యులు ఈ శ్రీను, బైండ్ల యువసేన రాష్ట్ర అధ్యక్షులు నాగిళ్ల రమేష్, నాయకులు కుంట్ల శేషాద్రి మాదిగ తదితరులు పాల్గొన్నారు.

# పోలింగ్ కేంద్రాలను పరిశీలించిన కమిషనర్ ఎల్ తాజ్ మోహన్‌రెడ్డి




జవహర్ నగర్, మేజర్న్యూస్ః జవహర్ నగర్ మున్సిపల్ కార్పోరేషన్‌లోని పలు పోలింగ్ కేంద్రాలను కమిషనర్ ఎల్ తాజ్ మోహన్‌రెడ్డి శుక్రవారం ఉదయం పరిశీలించారు. జవహర్‌నగర్‌లోని రచన పాఠశాల, జెడ్‌పిహెచ్ఎస్ బాలాజీనగర్ పాఠశాల, జెన్‌పిహెచ్ఎస్ పాఠశాల, ప్రైమరి స్కూల్‌లలో పోలింగ్ కేంద్రాలను తనిఖీ చేసి సిబ్బందితో మాట్లాడారు. లోకసభ ఎన్నికల నేపథ్యంలో బూత్‌ల వద్ద మౌలిక వసతులను ఏర్పాటు చేయాలని సిబ్బందికి సూచించారు. దివ్యాంగుల కోసం ర్యాంపు ఎత్తుగా లేకుండా చూడాలన్నారు. ఓటర్లకు ఇబ్బందులు లేకుండా అన్ని కేంద్రాల వద్ద అన్ని వసతులు కల్పిస్తున్నట్లు తెలిపారు. ఆయన వెంట డీఈ మాధవచారి, ఏఈ రాజశేఖర్, జూనియర్ అసిస్టెంట్ పాండు, కృష్ణప్ప, కృష్ణారెడ్డి, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వంపై ప్రతిపక్షాల ఆరోపణలు అర్థం లేనివి –మిద్దెల జితేందర్



కర్మన్ ఘాట్, మేజర్ న్యూస్ : రాష్ట్రంలోని కాంగ్రెస్ పార్టీ పార్లమెంటు అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించాలని తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ సేవాదళ్ అధ్యక్షులు మిద్దెల జితేందర్ కోరారు. చంపపేట్ లోని తన కేంద్ర కార్యాలయంలో శుక్రవారం మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన 6 గ్యారంటీలలో ఐదు గ్యారంటీలను వంద రోజుల్లో అమలు చేసినట్లు తెలిపారు. రంగారెడ్డి మహబూబ్ నగర్ జిల్లాలో ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ ఉన్నందున అమలు కాలేదని మిగతా దగ్గర అమలు అయింది అని తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రతి హామీని అమలు చేయనున్నట్లు తెలిపారు. ప్రతిపక్షాలు చేస్తున్న ఆరోపణలను ఆయన తీవ్రంగా ఖండించారు. ప్రభుత్వం ఏర్పడి ఐదు నెలలు కాకముందే ఆరోపణలు చేయడం సమంజసం కాదన్నారు. బి ఆర్ఎస్ పార్టీ పది సంవత్సరాలు పదవిలో ఉన్న ఇచ్చిన హామీలను నెరవేర్చలేదని విమర్శించారు. ఎస్సీలకు మూడు ఎకరాలు, నిరుద్యోగ భృతి ఎవరికి ఇచ్చారని అని ఆయన అన్నారు. బిజెపిలోని కేంద్ర ప్రభుత్వం 10 సంవత్సరాలు గడుస్తున్న నల్లధనాన్ని వెలికితీయకపోవడంతో పాటు ప్రతి ఒక్కరి ఖాతాలో 15 లక్షలు ఇస్తానని నేటికీ వేయలేదన్నారు. ప్రతి సంవత్సరం 2 కోట్ల ఉద్యోగాలు ఇస్తానని ఇవ్వలేదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం పార్లమెంటు ఎన్నికల అనంతరం ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చనున్నట్లు తెలిపారు. ప్రత్యేకంగా మల్కాజ్గిరి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పట్నం సునీత మహేందర్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలన్నారు. మిగతా 16 నియోజకవర్గాల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించాలని కోరారు.

## కొండా విశ్వేశ్వర్ రెడ్డి సమక్షంలో బిజెపిలోకి చేరికలు



హైదరాబాద్, 10 మే 2024: ఎన్నికల తేదీ దగ్గర పడుతున్న కొద్దీ భారతీయ జనతా పార్టీలోకి ఇతర పార్టీలను మంచి వలసలు జోరుగా సాగుతున్నాయి. శుక్రవారం చేవెళ్ల నియోజకవర్గం లోని అజీజ్ నగర్ పార్టీ కార్యాలయంలో 500 మంది కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలకు చెందిన నాయకులు, కార్యకర్తలు బిజెపిలో చేరారు. వారికి చేవెళ్ల పార్లమెంట్ బిజెపి అభ్యర్థి కొండా విశ్వేశ్వర్ రెడ్డి కాషాయ కండువాలు కప్పి భారతీయ జనతా పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి రంజిత్ రెడ్డి ఎన్ని కుట్రలు చేసిన చేవెళ్ల ప్రజలు తన వెంట నిలిచారని అన్నారు. పోల్ మేనేజ్‌మెంట్ పేరిట రంజిత్ రెడ్డి చేస్తున్న కుట్రలను అడ్డుకోవాలని ఆయన బిజెపి శ్రేణులకు పిలుపునిచ్చారు. తెలంగాణ రాష్ట్రంలో అటు కాంగ్రెస్ పార్టీకి ఇటు భారత రాష్ట్ర సమితికి కాలం చెల్లిందని అన్నారు. దేశం మొత్తం మోదీ హవా నడుస్తోందని చెప్పారు. మన రాష్ట్రంలోనూ భారతీయ జనతా పార్టీ 12 నుండి 15 స్థానాల్లో విజయం సాధించబోతుందని కొండా విశ్వేశ్వర్ రెడ్డి ఆశాభావం వ్యక్తం చేశారు. కార్యకర్తలు కష్టపడి పనిచేయడంతోనే తాను చేవెళ్లలో రెండు లక్షల పైచిలుకు ఓట్లతో విజయం సాధించబోతున్నానని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పలువురు బిజెపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## భారీ మెజారిటీతో కె.వి.ఆర్ గెలుపు ఖాయం - కొండా సంగీతారెడ్డి



హైదరాబాద్, 10 మే 2024: చేవెళ్ల పార్లమెంట్ సెగ్మెంట్ నుంచి భారతీయ జనతా పార్టీ అభ్యర్థి కొండా విశ్వేశ్వర్ రెడ్డి గారు భారీ మెజారిటీతో గెలవబోతున్నారని ధీమా వ్యక్తం చేశారు ఆయన సతీమణి కొండా సంగీతారెడ్డి. శుక్రవారం ఆమె శేరిలింగంపల్లి నియోజకవర్గం జూబ్లీహిల్స్ లోని హోటల్ దస్పల్లా లో నిర్వహించిన బ్రాహ్మణ ఆత్మీయ సంబంధం లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కొండా సంగీతారెడ్డి మాట్లాడుతూ రెండు లక్షల ఓట్ల మెజారిటీతో కొండా విశ్వేశ్వర్ రెడ్డి విజయం సాధిస్తారని ఆమె చెప్పారు. పార్లమెంట్ సెగ్మెంట్ లోని అన్ని వర్గాల ప్రజలు స్వచ్ఛందంగా తరలి వచ్చి కొండా విశ్వేశ్వర్ రెడ్డి గారికి మద్దతు పలుకుతున్నారని అన్నారు. ఆయన విజయాన్ని అడ్డుకోవడం కోసం ప్రత్యర్థి పార్టీలు ఎన్నో కుట్రలు చేస్తున్నాయని, కానీ వాటన్నింటినీ తట్టుకొని నిలబడటానికి ప్రజలంతా తమ వెంట నిలిచారని సంగీతారెడ్డి తెలిపారు. మే 13న ప్రతి ఒక్కరూ తరలి వచ్చి ఈవీఎంపై రెండవ స్థానంలో ఉన్న కమలం పువ్వు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని ఆమె కోరారు. బ్రాహ్మణ ఆత్మీయ సమ్మేళనంతో పలువురు బిజెపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఈటల రాజేందర్‌కి స్వాగతం పలికిన కమ్మ సంఘం



జుబ్లీహిల్స్, మేజర్ న్యూస్: మల్కాజిగిరి బీజేపీ ఎంపీ అభ్యర్థి ఈటల రాజేంద్ర కి కమ్మ సంఘ ఘన స్వాగతం పలికింది. జుబ్లీహిల్స్ నియోజకవర్గం దంబంధించి పలువురు బీజేపీ నాయకులు మోతీనగర్ వచ్చిన ఈటెలను కలిసారు. బీజేపీ సెంట్రల్ జిల్లా ఉపాధ్యక్షులు కిలారీ మనోహర్, కొడిచెర్ల మహేందర్, నాగరాజు, ఆలపాటి లక్ష్మీనారాయణ, రాహుల్ దేష్పండే, గారపాటి అనంతలక్ష్మి, ఎర్రగడ్డ డివిజన్ కి చందినటువంటి బీజేపీ సీనియర్ నాయకులు గూడూరి శ్రీధర్ రెడ్డి తఫితరులు కలిసి స్వాగత్కం పలికారు. అనంతరం గూడూరి శ్రీధర్ రెడ్డి మాట్లాడుతూ ఈటెల గెలువు మల్కాజ్ గిరి కే మలువు అని, కడ్గమ్ మనుషుల మీదకి కాదు, అవినీతి అక్రమాల తొరలు తెంచటానికన్నారు. ఒక మంచి మనిషి ని మన నియోజకవర్గానికి ఎంపీ గా భారీ మెజారిటీ తో గెలిపించి ఆశీర్వదించాలని ఓటర్లకు విజ్ఞప్తి చేశారు .

# మసీదులను అభివృద్ధి చేసాం

- గురుకుల పాఠశాలలు ఏర్పాటు చేశాం
- కాసానికి మద్దతుగా కార్పొరేటర్ రాగం ఎన్నికల ప్రచారం





గచ్చిబౌలి,మేజర్ న్యూస్ : తెలంగాణ తొలి ముఖ్యమంత్రివర్యులు శ్రీ కేసీఆర్ గారి ఆధ్వర్యంలోనే బీఆర్ఎస్ ప్రభుత్వం రాష్ట్రంలోని ముస్లిం మైనార్టీల అభివృఎద్ధి, సంక్షేమానికి పెద్దపీట వేసిందని శేరిలింగంపల్లి డివిజన్ కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ అన్నారు. శుక్రవారం డివిజన్ పరిధిలోని తారానగర్ మస్జీద్ ఈ హుస్సేనీ , లింగంపల్లి మెయిన్ రోడ్డు లోని మోతి మస్జిద్ ల వద్ద చేవెళ్ల ఎంపీ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్ కు ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని ముస్లిం సోదరులకు స్థానిక నాయకులతో కలిసి కరపత్రాలను అందజేస్తూ కాసానికి మద్దతుగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. మరోసారి కారు గుర్తుకు ఓటు వేసి కాసాని గారిని భారీ మెజారిటీతో గెలిపించాలని అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో శేరిలింగంపల్లి డివిజన్ అధ్యక్షులు, సీనియర్ నాయకులు, బీఆర్ఎస్ ముస్లిం మైనారిటీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ ఎంపీ అభ్యర్థిని మెజార్టీతో గెలిపించుకుని.. అభివృద్ధికి బాటలు వేసుకుందాం : ఎమ్మెల్యే కేపీ వివేకానంద



జీడిమెట్ల మేజర్ న్యూస్ : బిఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించుకుని.. మల్కాజిగిరి అభివృఎద్ధికి బాటలు వేసుకుందామని ఎమ్మెల్యే కేపీ వివేకానంద పార్టీ శ్రేణులకు ప్రజలకు పిలువునిచ్చారు. శుక్రవారం నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని సాయి నగర్, ఇందిరమ్మ కాలనీ ఫేస్ -1, ఫేస్ -2, రాజీవ్ గృఎహకల్ప ప్రాంతాలలో విస్తృఎతంగా పర్యటించారు. మల్కాజ్గిరి పార్లమెంట్ ఎంపీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించుకునేందుకు చేపట్టవలసిన చర్యలపై కుత్బుల్లాపూర్ హ్యాట్రిక్ ఎమ్మెల్యే కేపీ. వివేకానంద ముఖ్య నాయకులు, కార్యకర్తలతో కార్నర్ మీటింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కేపీ.వివేకానంద మాట్లాడుతూ నాయకులు, కార్యకర్తలు ఇంటింటి ప్రచారం నిర్వహించి ఓటర్లను కలుస్తూ గత పదేళ్లలో కుత్బుల్లాపూర్ లో జరిగిన అభివృఎద్ధిని ప్రజలకు వివరిస్తూ బిజెపి, కాంగ్రెస్ పార్టీల మోసపూరిత వాగ్దానాలను ప్రజలకు వివరించాలన్నారు. ఎమ్మెల్యేకి తోడుగా ఎంపీ అభ్యర్థి కూడా బిఆర్ఎస్ పార్టీకి చెందిన వారైతే అభివృఎద్ధి మరింత వేగవంతమవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్, బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రంగరాయ ప్రసాద్, నిజాంపేట్ ఇందిరమ్మ కాలనీ ఫేస్ 1,2,3 కార్పొరేటర్ మేకల వెంకటేష్, ప్రణయ ధనరాజ్ యాదవ్, జ్యోతి నర్సింహా రెడ్డి, రాఘవేంద్ర రావ్, కో ఆప్షన్ సభ్యులు అభిషేకే రెడ్డి, కుత్బుల్లాపూర్ నియోజక వర్గం యూత్ అధ్యక్షులు దూదిమెట్ల సోమేష్ యాదవ్, సీనియర్ నాయకులు రవి కాంత్, చందు ముదిరాజ్, నర్సింహా రెడ్డి, నాయకులు గోపాల్ ముదిరాజ్, డివిజన్ అధ్యక్షులు బైండ్ల నగేష్, ప్రవీణ్, మంజునాథ్, రంజిత్ రెడ్డి, వేణు గోపాల్, నిజాంపేట్ రాజీవ్ గృఎహకల్ప డివిజన్ అధ్యక్షులు ముత్యాలు, బిక్షపతి, నాయకులు కుమార్ రెడ్డి, వెంకటేష్, సిద్ది లింగం, శ్రీను, మహిళా అధ్యక్షురాలు అర్పిత ప్రకాష్, మహిళా నాయకులు స్వర్ణ కుమారి, హిమామి, సుకన్య, సరస్వతి, హైమావతి, మంజుల, స్వరూప, బతుకమ్మ టీమ్, బాచుపల్లి సాయి నగర్ కార్పొరేటర్ పైడి మాధవి, డివిజన్ అధ్యక్షులు జహంగీర్, సీనియర్ నాయకులు సయ్యద్ షకిల్, జలగం చంద్రయ్య, తదితరులు పాల్గొన్నారు.

## అనుముల రవీందర్‌కు రూ.10వేల ఆర్థిక సహాయం-'కళాసూర్య' ప్రభాకరాచారి



ముషీరాబాద్/రవీంద్రభారతి,మేజర్న్యూస్ ః గాయకుడు, కవి అనుముల రవీందర్‌కు కళాసూర్య సంస్థ వ్యవస్థాపకులు అనుముల ప్రభాకరాచారి రూ. 10వేల ఆర్థిక సహకారం అందించారు. ఈ కార్యక్రమం రవీంద్రభారతిలో సంస్థ సాంస్కృతిక కార్యక్రమంలో చెక్కును అందించారు. యునాని ఆసుపత్రిలో కంపౌండర్‌గా వైద్యసేవలు అందిస్తున్నాడు రవీందర్. ఇద్దరు ఆడపిల్లలు రవీందర్‌కు ప్రతిభావంతంగా చదువుతున్నారు. కానీ ఆర్థికంగా బాధపడుతూ ఉండటంతో బాలికల చదువుకు సంస్థ ఈ ఆర్థిక సహకారాన్ని అందించింది. పార్కిన్సన్ నరాల బలహీనతతో బాధపడుతున్న రవీందర్ కుటుంబానికి ఆర్థిక సహకారాన్నిఅందివ్వడం జరిగిందిన అనుముల పేర్కొన్నారు. మ్యూజికల్ నైట్ ఏర్పాటు చేసి దివ్యాంగులకు, పేదవారిని ఆదుకునేందుకు తాను కృషిచేసేందుకు సంకల్పించిన్నట్లు ప్రభాకరాచారి తెలిపారు.

## సోనాలికా 2025 ఆర్థిక సంవత్సరంలోకి 11,656 మొత్తం ట్రాక్టర్ల అమ్మకాలతో దూసుకెళ్తోంది.

హైదరాబాద్ మేజర్ న్యూస్ : 2024 ఆర్థిక సంవత్సరంలో అపూర్వ విజయం తర్వాత..అత్యధిక వార్షిక మొత్తం మార్కెట్ వాటా, భారతదేశం యొక్క నెం.1 ట్రాక్టర్ ఎగుమతి బ్రాండ్సోనాలికా ట్రాక్టర్స్ తన ప్రయాణాన్ని పటిష్టమైనదానితో ప్రారంభించినందుకు ఉత్సాహంగా ఉందికొత్త ప్లాట్ ఫామ్.. కంపెనీ మొత్తం 11,656 ట్రాక్టర్ల అమ్మకాలను నమోదు చేసింది.మరియు దానితో ఏప్రిల్ లో వై-ఓ-వై ప్రాతిపదికన మార్కెట్ వాటాను శ్వపొందడం కొనసాగించిందిపట్టుదల, పట్టుదల. సోనాలికా వరల్డ్ నెం.1 నుంచి విడుదల చేసిన ప్రతి వినూత్న ట్రాక్టర్ హోషియార్ పూర్ లోని ట్రాక్టర్ ప్లాంట్ డెలివరీ పరంగా శ్రేష్టతను ప్రదర్శిస్తుంది రైతులకు ఉత్పాదకత మరియు లాభదాయకత. పర్ఫెక్ట్ క్రియేట్ చేయడంలో సోనాలికా పట్టుదల హెవీ ట్రాక్టర్ రేంజ్ లో నాణ్యత మరియు పనితీరు యొక్క మిశ్రమం ఈ క్రింది వాటిని ఎనేబుల్ చేసింది భారతదేశంలో 3 వ అతిపెద్ద ట్రాక్టర్ బ్రాండ్ స్థానాన్ని దృఎఢంగా పొందనున్న కంపెనీ ప్రపంచంలోనే అతిపెద్ద ట్రాక్టర్ మార్కెట్.. కంపెనీ ఇప్పటికే 5 సంవత్సరాల కాలపరిమితిని ప్రారంభించింది.వారంటీ మరియు ట్రాక్టర్ ధరలను దాని వెబ్ సైట్ లో ప్రదర్శించడం, ఇది వాటిని ఉంచుతుంది తమ వ్యవసాయంలో సోనాలికా నమ్మకమైన భాగస్వామిగా ఉన్నందుకు ఎల్లప్పుడూ ఉత్సాహంగా ఉన్నారు ప్రయాణం.కొత్త బెంచ్ మార్క్ పనితీరుపై తన ఆలోచనలను పంచుకున్న శ్రీ రామన్ మిట్టల్, ఇంటర్నేషనల్ ట్రాక్టర్స్ లిమిటెడ్ జాయింట్ మేనేజింగ్ డైరెక్టర్ మాట్లాడుతూ.. 11,656 అద్భుతమైన ప్రదర్శనతో మా ;25 ప్రయాణాన్ని ప్రారంభించినందుకు సంతోషంగా ఉంది ఏప్రిల్ 24 లో మొత్తం ట్రాక్టర్

సోనాలికా 2025 ఆర్థిక సంవత్సరంలోకి 11,656 మొత్తం ట్రాక్టర్ల అమ్మకాలతో దూసుకెళ్తోంది.



అమ్మకాలు మార్కెట్ వాటా లాభంతో ఉన్నాయి. మన అడ్వాన్స్డ హెవీడ్యూటీ ట్రాక్టర్ సిరీస్ లు నిరంతరం రైతులను కొత్త ప్రపంచం వైపు నడిపించాయి అవకాశాలు మరియు అందుకే మనం ఈ రోజు సగర్వంగా 15+ లక్షల రైతు కుటుంబంగా ఉన్నాము. అంతేకాకుండా ఎల్ నినో ప్రభావం బలహీనపడి సాధారణం కంటే ఎక్కువగా కొనసాగుతోంది. వచ్చే ఏడాది రుతుపవనాల అంచనాలు, జలాశయాలు వుంజుకునే అవకాశం సాధారణ స్థాయికి వేగంగా చేరుకోవడం, తరువాత ఆరోగ్యకరమైన గిరాకీని స్థాఎపించాలి ఏడాదిలో.. అపరిమితమైన అవకాశాలతో నిండిన సంవత్సరంతో, మేము ఇప్పుడు ఉన్నాము 2025 ఆర్థిక సంవత్సరంలో రైతును పెంచడం కొరకు కొత్త ఉత్పత్తులను ప్రారంభించడానికి మరింత విశ్వాసంఉత్పాదకత అనేది మనం విశ్వసించే దానికే పరిమితం ఉండదు

## అన్ని వ్యాపారాలలో టెక్నాలజీదే కీలకపాత్ర

– గ్రాన్యూల్స్ ఎండీ, సీఈవో రామ్ రావు



హైదరాబాద్, మే 2024: ఫార్మా రంగంతో పాటు అన్ని వ్యాపారాలలో టెక్నాలజీ కీలకపాత్ర పోషిస్తుందని గ్రాన్యూల్స్ ఇండియా లిమిటెడ్ జాయింట్ మేనేజింగ్ డైరెక్టర్, చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ డాక్టర్ కేవీఎస్ రామ్ రావు తెలిపారు. జాతీయ సాంకేతిక దినోత్సవాన్ని పురస్కరించుకొని శుక్రవారం ఒక ప్రకటన విడుదల చేశారు. గ్రాన్యూల్స్ ఇండియాలో గ్రీన్ సైన్స్ ద్వారా జీవితాలను స్వస్థపరిచేందుకు అత్యాధునిక సాంకేతికతను ఉపయోగిస్తున్నా మని తెలిపారు. ఇది మా నిబద్ధతకు నిదర్శనమన్నారు. గ్రీన్ కెమికల్, ఫార్మాస్యూటికల్ పరిశ్రమకు మార్గదర్శకత్వం వహించడంపైన మా దృఎష్టి అంతా ఉందన్నారు. విభిన్న సాంకేతిక ప్లాట్‌ఫారమ్‌లలో ఆవిష్కరణలు పర్యావరణ ప్రభావాన్ని తగ్గించేందుకు అవకాశం కలదన్నారు. ఇది అభివృఎద్ధి, ఉత్పాదకతతో కూడిన విస్తరణకు దారితీస్తుందని పేర్కొన్నారు. స్థిరంతర ఉత్పాదకత ద్వారా అడుగడుగునా ఆవిష్కరణలు అమలు చేయబడతాయన్నారు. సంప్రదాయ లోహ ఉత్ప్రేరకాలపై బయోక్యాటలిస్ట్‌లను ఎంచుకోవడం ద్వారా సంప్రదాయ రసాయనాలను పర్యావరణ అనుకూల ఆకుపచ్చ వనరులతో భర్తీ చేయడం ద్వారా ప్రాణాలను రక్షించే మందులను అందించడానికి ప్రయత్నిస్తున్నామని తెలిపారు. మెరుగైన ఆరోగ్య సంరక్షణ కోసం గ్రాన్యూల్స్ కృఎషి చేస్తుందన్నారు.

## దేశంలో అన్ని వర్గాల ప్రజల మద్దతు మోదీకే కొండా విశ్వేశ్వర్ రెడ్డి



హైదరాబాద్, 10 మే 2024: దేశంలో కుల, మతాలు, ప్రాంతీయ బేధాలకు అతీతంగా ప్రజలంతా నరేంద్ర మోదీకీ, భారతీయ జనతా పార్టీకి మద్దతు పలుకుతున్నారని అన్నారు కొండా విశ్వేశ్వర్ రెడ్డి. శేరిలింగంపల్లి నియోజకవర్గంలో శుక్రవారం ఉదయం కంటెస్టెడ్ ఎమ్మెల్యే రవికుమార్ యాదవ్ ఆధ్వర్యంలో భారీ రోడ్ షో నిర్వహించారు. వివేకానంద నగర్ కమాన్ నుండి చిత్తారమ్మ టెంపుల్, దీనబంధు చౌరస్తా, వెంకటేశ్వర్ నగర్ కాలనీ, జలకన్య హోటల్, ఆల్విన్ కాలనీ లాస్ట్ బస్ స్టాప్, ఎల్లమ్మ బండ చౌరస్తా, ఉషా ముళ్లపూడి కమాన్ వరకు చేపట్టిన బైక్ ర్యాలీకి ప్రజల నుంచి భారీ స్పందన వ్యక్తమైంది. ఈ సందర్భంగా కొండా విశ్వేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ మరోసారి నరేంద్ర మోదీని ప్రధానమంత్రిని చేయడానికి యావత్ దేశం మొత్తం సిద్ధమైందని అన్నారు. చేవెళ్లలో తాను రెండు లక్షల ఓట్ల మెజార్టీతో విజయం సాధించబోతున్నానని ధీమా వ్యక్తం చేశారు. తాను ప్రజల్లో ఉండి ప్రచారం చేస్తుంటే.. ప్రత్యర్థి రంజిత్ రెడ్డి మాత్రం పోల్ మేనేజ్ మెంట్ పేరుతో డబ్బు, మద్యాన్ని నమ్ముకున్నారని కొండా విశ్వేశ్వర్ రెడ్డి విమర్శించారు. ఈ రోడ్ షోలో శేరిలింగంపల్లి నియోజకవర్గ బీజేపీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో మహిళలు, యువకులు పాల్గొన్నారు.

## దేవరుప్పల బాలకృష్ణకు ఘనంగా జన్మదిన వేడుకలు

అంబర్‌పేట్ సీనియర్ సిటిజన్ ఆధ్వర్యంలో బర్త్‌డే విషెస్



హైదరాబాద్ మేజర్ న్యూస్ (సిటీ ప్రతినిధి) :అంబర్పేట్ సీనియర్ సిటిజెన్స్ గ్రూప్ ఆధ్వర్యంలో దేవరుప్పల బాలకృఎష్ణ పుట్టినరోజును ఆయన స్వగృఎహంలో స్నేహితులందరూ కలిసి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మిత్రులందరు శాలువా కప్పి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం దేవ రూపాయల బాలకృఎష్ణ పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపిన మిత్రులందరికీ పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు. తన పుట్టినరోజు మిత్రులందరి మధ్య జరిగినందుకు బాలకృఎష్ణ ఆనందం వ్యక్తం చేశారు . ఈ కార్యక్రమానికి దేవరుప్పుల ఆంజనేయులు, పద్మ పాండురంగం, దేవరుప్పుల కుమార్, దేవరుప్పుల విజయ్ కుమార్, నక్క రమేష్, మల్లేష్ గౌడ్, వెంకటేశ్వర్లు, హంశరాం, పోలీస్ సత్తయ్య, ఆర్టీసీ రాములు, పూజారి సోమయ్య గౌడ్, తండు అంజయ్య గౌడ్ పాల్గొన్నారు.

# దేవుడు మీద ఒట్టు, అక్షింతలు అంటే ఓట్లు వేస్తారా

## మల్కాజిగిరి మరింత అభివృద్ధి జరగాలంటే బిఆర్ఎస్ రావాలి : ఎమ్మెల్యే కేపీ. వివేకానంద



నిజాంపేట్ మేజర్ న్యూస్ : దేవుడు మీద వొట్లు వేస్తూ ఒకరు.. దేవుడు అక్షింతలంటూ ప్రజలను మభ్యపెడుతూ మరొకరు దిగజారుడు రాజకీయాలు చేస్తున్నారని, మల్కాజిగిరి మరింత అభివృఎద్ధి జరగాలంటే బిఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డిని అధిక మెజార్టీ గెలిపించాలని ఎమ్మెల్యే కేపీ. వివేకానంద పేర్కొన్నారు. శుక్రవారం మల్కాజ్గిరి పార్లమెంట్ ఎంపీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డికి మద్దతుగా కుత్బుల్లాపూర్ హ్యాట్రిక్ ఎమ్మెల్యే నిజాంపేట్ కార్పొరేషన్ పరిధి ఇందిరానగర్, రాజీవ్ గాంధీ నగర్ ప్రాంతాలలో విస్తృఎతంగా పర్యటించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కేపీ.వివేకానంద మాట్లాడుతూ గత పదేళ్ల కాలంలో కేంద్ర ప్రభుత్వ మద్దతు లేకున్నా బిఆర్ఎస్ అధినేత సీఎం కేసీఆర్ తెలంగాణ రాష్ట్రాన్ని దేశంలోనే నెంబర్ వన్ గా నిలిపారన్నారు. బిజెపి, కాంగ్రెస్ పార్టీలకు రాజకీయాలే ముఖ్యం కానీ, ప్రజల బాగోగులు అవసరం లేదన్నారు. సంవత్సరానికి రెండు లక్షల ఉద్యోగాలు ఇస్తామని అధికారంలోకి వచ్చిన బిజెపి ప్రభుత్వం నిరుద్యోగుల గురించి వారి బాగోగుల గురించి ఆలోచించి ఉంటే కేంద్ర ప్రభుత్వంలో 18 లక్షల ఉద్యోగాలు ఖాళీగా ఉండేవి కావన్నారు. గతంలో మల్కాజిగిరికి ఎంపీగా ఉన్న రేవంత్ రెడ్డి మనకు చేసింది ఏమీ లేదని, సీఎం అయ్యాక చేసేది ఏమీ లేదన్నారు. మన ఓటుతో ఎంపీగా గెలిచి సీఎం స్థాయికి ఎదిగిన రేవంత్ రెడ్డి మల్కాజిగిరిని మరిచి కొడంగల్ కు మాత్రం ప్రత్యేక నిధులు కేటాయించారన్నారు. అభివృఎద్ధి చేసింది ఏమి లేక దేవుడి పేరుమీద బిక్షాటన చేస్తూ ఓట్లు అడుగుతూ బిజెపి, కాంగ్రెస్ ప్రభుత్వాలు దిగజారుడు రాజకీయాలు చేస్తున్నాయి. ఇటువంటి చిల్లర రాజకీయాలు చేసే బిజెపి, కాంగ్రెస్ పార్టీలను పక్కనపెట్టి గత పదేళ్ల కాలంలో తెలంగాణ రాష్ట్రాన్ని దేశంలోనే అగ్రగామిగా నిలిపిన బిఆర్ఎస్ పార్టీకి మే 13న జరిగే ఎన్నికల్లో భారీ మెజార్టీని అందించి, అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డికి ఓటు వేయాలన్నారు. ఈ కార్యక్రమంలో బాచుపల్లి పరిధిలో డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్, ఎన్ఎంసి బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రంగరాయ ప్రసాద్, ఇందిరానగర్, రాజీవ్ గాంధీ నగర్ కార్పొరేటర్లు ఆగం రాజు, బాలాజీ నాయక్, గాజుల సుజాత, సీనియర్ నాయకులు చంద్రగిరి సతీష్, రాజేందర్ రెడ్డి, స్థానిక డివిజన్ అధ్యక్షులు కాదరయ్య, సతీష్ రెడ్డి, మల్లయ్య, రవీందర్ రెడ్డి, ఎన్ఎంసి యువజన విభాగ అధ్యక్షులు ప్రవీణ్ గౌడ్, మహిళా అధ్యక్షులు అర్పిత ప్రకాష్, మహిళా నాయకురాలు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# మురళి గౌడ్ ఆధ్వర్యంలో రౌండ్ టేబుల్ సమావేశం



జూబ్లీహిల్స్, మేజర్ న్యూస్ : పార్లమెంట్ ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో జూబ్లీహిల్స్ నియోజకవర్గం, యూసుఫ్ గూడా డివిజన్ లో వెంకటగిరిలో గుర్రం మురళి గౌడ్ ఆధ్వర్యంలో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో సికింద్రాబాద్ పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి దానం నాగేంద్ర ను బలపరుస్తూ తీర్మానం చేయడం అలాగే ఎన్నికల ప్రచారానికి శనివారము చివర రోజు కావున, పెద్ద సంఖ్యలు బైక్ ర్యాలీ ఇంకా వీధి వీధికి వెళ్లి ప్రచారం చేసి దానం నాగేంద్ర ను గెలిపించాల్సిందిగా తీర్మానించారు. ముఖ్యంగా ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ ప్రవేశపెట్టిన 6 గారెంటీ ల పైన ప్రచారం చేయాల్సిందిగా కార్యకర్తలను సూచించారు. కార్యక్రమంలో మైనారిటీ సభ్యులు మొహమ్మద్ హాంధం, లక్ష్మణ్, వెంకట్ రెడ్డి, వినోద్ కుమార్, యాదగిరి గౌడ్, , శ్రీనివాస్, కే. రమేష్, కనకదుర్గ ఇంకా కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## కొండా విశ్వేశ్వర్ రెడ్డికి మద్దతుగా మహిళలు

# ఇంటింటి ప్రచారం



చందానగర్,మేజర్ న్యూస్ : బిజెపికి మద్దతుగా, కొండా విశ్వేశ్వర్ రెడ్డిని గెలిపించారని కోరుతూ చందానగర్ లో విస్తృఎత ప్రచారం వినూత్నంగా చేస్తున్న మహిళా నేతలు చందానగర్ డివిజన్ లో నరేంద్రమోడీకి, కొండా విశ్వేశ్వర్ రెడ్డిని గెలిపించాలని కోరుతూ బిజెపి మహిళలు చేస్తున్న ప్రచారానికి పెద్ద ఎత్తున మద్దతు లభిస్తుందని అన్నారు.. ఇంటింటికి తిరుగుతూ స్టిక్కర్లు, కరపత్రాల ద్వారా చేస్తున్న ప్రచారం ఓటర్లను ఆకట్టుకుంటున్నదని ఈ సందర్భంగా వారు అన్నారు. జనం మూడ్ బిజెపికి అనుకూలంగా ఉందని బిజెపి ఘన విజయం సాధించి మోడోసారి మోడీ గారు ప్రధాని కావడం తథ్యమన్నారు. ఈ ప్రచారంలో యాళ్ల శ్రీవాణి, అనూరాధ, శోభాదూబే, అనూరాధ, అరవింద్ తదితరులు పాల్గొన్నారు.

# ఓఆర్ఆర్ ప్రాజెక్టు ఫేజ్ -2 పనుల పరిశీలన

## జలమండలి ఎండి సుదర్శన్ రెడ్డి



హైదరాబాద్ మేజర్ న్యూస్ (సిటీ ప్రతినిధి):ఔటర్ రింగ్ రోడ్డు పరిధిలో విస్తరించిన గ్రామాలు, కాలనీలు, గేటెడ్ కమ్యూనిటీలకు తాగునీటి సరఫరా చేసేందుకు జలమండలి చేపట్టిన ఓఆర్ఆర్ ప్రాజెక్టు ఫేజ్ – 2 లోని ప్యాకేజీ 2 లో ఉన్న మల్లంపేట (3 ఎంఎల్ సామర్థ్యం) రిజర్వాయర్ ను సుదర్శన్ రెడ్డి శుక్రవారం సందర్శించారు. అనంతరం అదే మండలంలోని బాచుపల్లి ఫిల్లింగ్ స్టేషన్ ను సందర్శించి.. ట్యాంకర్ల వివరాలు తెలుసుకుని, రికార్డులు పరిశీలించారు.ఎండీ సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ.. ఈ ప్యాకేజీలో నిర్మిస్తున్న 38 రిజర్వాయర్లకు గానూ ఇప్పటికే 13 పూర్తయి అందుబాటులోకి వచ్చాయన్నారు. మిగిలిన 25 రిజర్వాయర్ల నిర్మాణ పనులు సైతం 90 శాతం పూర్తయినట్లు తెలిపారు. వాటి పనుల్ని త్వరితగతిన పూర్తి చేసి ఈ జూన్ వరకు అందుబాటులోకి తీసుకు రావాలని సూచించారు. ఇందులో కొత్తగా 1250 కిలో మీటర్ల మేర కొత్త పైపు లైన్ వేస్తున్నామని.. ఇది దాదాపు పూర్తి కావచ్చినట్లు తెలిపారు. అలాగే ఇన్ లెట్, అవుట్ లెట్ పనులు పరిశీలించి త్వరగా పూర్తి చేయాలన్నారు. రిజర్వాయర్ల ప్రాంగణాల్లో ఆహ్లాదకరమైన వాతావరణం కోసం సుందరీకరణ పనులు చేపట్టాలని సూచించారు. అనంతరం రిజర్వాయర్ల ప్రాంగణంలో నిర్మించి పంప్ రూమ్ ను ఎండీ పరిశీలించారు.

కుత్బుల్లాపూర్ మండలంలో మొత్తం 8 రిజర్వార్లు నిర్మిస్తున్నారు. వీటి సామర్థ్యం 17 ఎంఎల్. 265 కిలోమీటర్ల మేర పైపు లైన్ వేస్తున్నారు.

ఈ కార్యక్రమంలో ఓఆర్ఆర్ సీజీఎం టీడీ శ్రీధర్, జీఎం సంతోష్, ఇతర అధికారులు పాల్గొన్నారు.



ఓఆర్ఆర్ ప్రాజెక్టు ఫేజ్ – 2 స్వరూపం

ఓఆర్ ఆర్ ఫేజ్ – 2 ప్రాజెక్టును మొత్తం రూ.1200 కోట్ల వ్యయంతో చేపట్టగా.. కొత్తగా 73 సర్వీసు రిజర్వాయర్లు (138 మిలియన్ లీటర్ల సామర్థ్యం), 2988 కిలో మీటర్ల మేర నూతన పైపు లైను నెట్ వర్క్ ను నిర్మిస్తున్నారు. ఈ ప్రాజెక్టు పూర్తయి రిజర్వాయర్లు అందుబాటులోకి వస్తే మొత్తం 3.6 లక్షల కుటుంబాలు, 25 లక్షల జనాభాకు ప్రయోజనం కలుగుతుంది. ఓవరాల్ గా ఇందులో 7 మున్సిపల్ కార్పొరేషన్లు, 18 మున్సిపాలిటీలు, 24 గ్రామ పంచాయతీలు లబ్ది పొందుతాయి. దీన్ని రెండు ప్యాకేజీల్లో పూర్తి చేయాలని నిర్ణయించారు.

ప్యాకేజీ – 1 : మొదటి ప్యాకేజీలో రూ. 613 కోట్లతో 33 సర్వీసు రిజర్వాయర్లు, 1522 కిలోమీటర్ల మేర పైపు లైను నెట్ వర్క్ నిర్మాణం చేపడుతున్నారు. దీని పరిధిలోకి సరూర్ నగర్, మహేశ్వరం, శంషాబాద్, హయత్ నగర్, ఇబ్రహీం పట్నం, ఘట్ కేసర్, కీసర (7 మండలాలు) వస్తాయి. మొత్తం 4.36 లక్షల మందికి ప్రయోజనం కలుగుతుంది.

ప్యాకేజీ – 2 : రెండో ప్యాకేజీలో కొత్తగా 38 సర్వీసు రిజర్వాయర్లు, 1250 కిలో మీటర్ల మేర పైపు లైను నెట్ వర్క్ నిర్మాణం చేపడుతుండగా.. వీటికయ్యే ఖర్చు రూ. 587 కోట్లు. దీని పరిధిలోకి రాజేంద్రనగర్, శామీర్ పేట్, మేడ్చల్, కుత్బుల్లాపూర్, పటాన్ చెరు, ఆర్సీపురం, బొల్లారం (5 మండలాలు) వస్తాయి. మొత్తం 1.96 లక్షల మందికి లబ్ది కలగనుంది.

# ఆర్ కృష్ణయ్యపై దాడిని నిరసిస్తూ నిరసన

## -కూకట్‌పల్లి వై జంక్షన్‌లో రాష్ట్ర బీసీ నాయకులు

## -ఎమ్మార్పీఎస్ నాయకుల నల్ల బ్యాచులతో నిరసన



కూకట్ పల్లి, మేజర్ న్యూస్: బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు ఆర్ కృాఎష్ణయ్య దాడిని ఖండిస్తూ అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన తెలిపారు.బీసీల ఆరాధ్య దైవం, బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి, అలు పెరుగని ఉద్యమ కిరీటం, బీసీల గుండెచప్పుడు, తన జీవితాన్ని బీసీలకు అంకితం చేసిన మహా యోధుడు టైగర్ ఆర్ కృాఎష్ణయ్య గ పైన రాత్ర కాళహస్తిలో జరిగిన దాడికి మేమందరం ఖండిస్తున్నాము, దాడి చేసిన వాడినీ ఆ దాడి చేపించిన వారి పైన కఠిన చర్యలు తీసుకోవాలని తీవ్రంగా ఖండిస్తూ కూకట్పల్లి వై జంక్షన్ లో అంబేద్కర్ విగ్రహం దగ్గర మేడ్చల్ జిల్లా బీసీ సంఘం, బీసీ జర్నలిస్ట్ ఫోరం అధ్యక్షులు తెల్ల హరికృాఎష్ణ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు, ఈ కార్యక్రమానికి జాతీయ కన్వీనర్ గుజ్జ కృాఎష్ణయ్య, రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎం పృాఎథ్వీ గౌడ్, తెలంగాణ బీసీ వికాస్ సమితి రాష్ట్ర అధ్యక్షులు బాశెట్టి నర్సింగ్ రావు, తెలంగాణ యూత్ ఫోర్స్ రాష్ట్ర అధ్యక్షులు బింగి రాములు, మేడ్చల్ జిల్లా ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు డోలక్ నర్సింగరావు, సీనియర్ పాత్రికేయులు లాజర్ ఎమ్మార్పీఎస్, బీసీ సీనియర్ నాయకులు కమలాకర్, సదానంద్ గౌడ్, జోరావురి అశోక్, కుమార్ తదితరులు పాల్గొని నిరసన కార్యక్రమాన్ని నల్ల బ్యాచ్లను ధరించి నిర్వహించారు.

సూర్య

సబ్-ఎడిటర్స్ కావలెను

'సూర్య' దినపత్రిక హెడ్ ఆఫీస్‌లో పని చేయుటకు

సబ్-ఎడిటర్స్ మరియు పేజ్ డిజైనర్స్ కావలెను

సంప్రదించవలసిన ఫోన్ నెం.

9494662279

మేనేజర్ - హెచ్ఆర్

సూర్య కార్యాలయం

Surya Soudha, Plot No.185, Siddi Vinayaka Nagar, Opp: Hi-Tech City, Near YSR Statue, 100 Ft. Road, Madhapur, Hyderabad - 500 072

# కార్వాన్‌లో అక్షయ తృతీయ పర్ణ మహొత్సవం

హైదరాబాద్, మేజర్‌న్యూస్: మంది జనులు గత ఏడాది కాలంగా ప్రత్యామ్నాయ రోజు భోజనం చేస్తూ ఉపవాసం ఉన్న వారు కార్వాన్‌లోని దాదావాడి జైన దేవాలయంలో ఈరోజు చెరుకు రసం సేవించి ఉపవాస దీక్షను విరమించారు. ఉపవాసం ఉన్నవారిలో కొంతమంది 86 సంవత్సరాల వయస్సు గలవారు మరియు యువతీ, యువకులు ఉన్నారు, కేవలం 19 సంవత్సరాలు. ఇందులో పురుషుల కంటే ఎక్కువ మంది మహిళలు ఉన్నారు. వీరిలో కొందరు 35 ఏళ్లుగా ఉపవాసం ఉన్నారు. ఈ వేడుకను అక్షయ తృతీయ పర్ణ మహోత్సవ్ అంటారు. ఇది నిన్న ప్రారంభమై నేటితో ముగిసింది. అంతకుముందు హైదరాబాద్, సికింద్రాబాద్ జంట నగరాల నుండి 32 మందితో సహా భారతదేశం అంతటా నుండి ఈ 108 మంది జైనుల ఉపవాస దీక్షలను 25 చక్కగా అలంకరించబడిన రథాలలో గుడి మల్కాపూర్‌లోని సాయిబాబా ఆలయం నుండి దాదావాడి జైన దేవాలయం కారవాన్ వరకు కి.మీ పొడవునా ఊరేగింపుగా తీసుకువెళ్లారు. నాసిక్‌కు చెందిన విమ్లాభాయ్ కొచర్ గత 35 సంవత్సరాలుగా ప్రత్యామ్నాయ రోజులు తిని ఉపవాసం ఉంటున్నారు. కాంతా భాయ్ 16 ఏళ్లుగా నిరాహార దీక్ష చేస్తున్నారు. ఉగం భాయ్ గాంధీ 81 ఏళ్ల మహిళ, గత 24 సంవత్సరాలుగా ఉపవాస దీక్ష చేస్తున్నారు. సైక్లింగ్ వ్యాపారం చేస్తున్న సికింద్రాబాద్‌కు చెందిన కిషోర్ గోలెచా 24 ఏళ్లుగ ఉపవాస దీక్ష చేస్తున్నాడు. సంగీత కొఠారి అనే 52 ఏళ్ల మహిళ గత 7 సంవత్సరాలుగా దీక్ష చేస్తోంది. నాసిక్‌కి చెందిన 52 ఏళ్ల సునీత వినోద్ తొలిసారి ఈ ఘనత సాధించింది. హైదరాబాద్‌కు చెందిన కృషి బండారి అనే 19 ఏళ్ల యువతి రెండోసారి సవత్సరాంతం ఊవాసం చేసింది. మనం అతిగా చేసే ప్రతిదానిపై నియంత్రణ పాటించడం ఉపవాసం తనకు నేర్పిందని చెప్పారు. నాకు జీవితంలో చాలా మంచి క్రమశిక్షణ కూడా నేర్పింది అన్నారు. 20 ఏళ్లుగా ఉపవాసం ఉన్న హైదరాబాద్‌కు చెందిన మహేంద్ర లూనావత్ ఆహారంపై మనస్సు నియంత్రణ అని అన్నారు. నేను మనస్సులో నిర్ణయించుకున్నాను, ఉపవాసంలో నాకు ఎటువంటి సమస్య లేదు. యువకులు, మొదటి సారి వారానికి ఒకసారైనా ఉపవాసం ప్రారంభించాలని ఆయన కోరారు. స్విగ్గి, జొమాటో వంటి ఫుడ్ డెలివరీ ప్లాట్‌ఫారమ్‌ల నుండి మౌస్ క్లిక్‌తో ఆహారం అందుబాటులో ఉన్న యుగంలో, ఆహారంపై నియంత్రణ సాధించడానికి ఉపవాసమే ఏకైక మార్గం. మనం తినేది మనమే. ఊబకాయం పెరుగుతోంది. వారానికి ఒక్కసారైనా ఉపవాసం ఉండటమే ఉత్తమ మార్గం అని ఆయన అన్నారు జైన గురువు డాక్టర్ సంకిత్ ముని జీ, మరో ఇద్దరు జైన సన్యాసుల మార్గదర్శకత్వంలో ఉపవాస దీక్ష నిర్వహించారు. ఈ రోజున నాసిక్, పూణే, జోధ్‌పూర్, కర్ణాటక, చెన్నై, హైదరాబాద్ వంటి భారతదేశం నుండి దాదాపు 2000 మంది జైనులు పాల్గొన్నారు ఆర్గనైజింగ్ బాడీ ఆఫీస్ బేరర్లు స్వరూప్‌చంద్ కొఠారి, గౌతమ్ చంద్ డాంక్, సజ్జన్ గాంధీ, అన్నరాజ్ బఫ్నా మరియు వినోద్ కిమ్టీలు తెలిపారు. చెరకు రసంతో 108 మంది జైనులు తమ సంవత్సరం పాటు కొనసాగిన ప్రత్యామ్నాయ నిరాహార దీక్షను ముగించారు. జైనమతంలో, అక్షయ తృతీయ ముఖ్యమైనది, ఎందుకంటే ఇది మొదటి తీర్థంకరుడు, రిషబ్ దేవ్ భగవాన్ జ్ఞాపకార్థం, ఆయన చెరకు రసాన్ని సేవించడం ద్వారా ఒక సంవత్సరం సన్యాసాన్ని (తీవ్రమైన స్వీయ-క్రమశిక్షణ, అన్ని రకాల విలాసాలను నివారించడం), ఉపవాసాన్ని ముగించారు.

కొందరు జైనులు ఈ పండుగను అక్షయ తృాఎతీయ పర్ణ మహోత్సవంగా పేర్కొంటారు.

సన్యాసి అభ్యాసాలలో సాధారణ జీవనం, యాచించడం, ఉపవాసం మరియు వినయం, కరుణ, ధ్యానం, ఓర్పు మరియు ప్రార్థన వంటి నైతిక అభ్యాసాలు ఉన్నాయి. అక్షయ తృాఎతీయ పర్ణ మహోత్సవం అటువంటి సంవత్సరం పాటు కొనసాగే కఠినమైన స్వీయ-క్రమశిక్షణకు ముగింపు పలికింది. గ్రేటర్ హైదరాబాద్‌లోని వర్ధమాన్ స్థానక్వాసి జైన శ్రావక్ సంఘ్ ఆధ్వర్యంలో అక్షయ తృతీయ పర్ణ మహోత్సవం నిర్వహించారు.

## అలొవేరాతో చింపిరి జుట్టుకు సంరక్షణ




హైదరాబాద్, మేజర్‌న్యూస్: వేసవి ప్రారంభమైనందున, యూవీ కిరణాలు, తేమ, కాలుష్యంల హానికరమైన ప్రభావాల నుండి మీ జుట్టును రక్షించే శిరోజ సంరక్షణ దినచర్యను క్రమం తప్పకుండా అనుసరించడం చాలా ముఖ్యం. ఈ కాలుష్య కారకాల కలయిక తరచుగా నిస్తేజంగా, పొడిగా ఉండే, చింపిరి జుట్టుకు దారితీస్తుంది. అంతేకాకుండా, కఠిన జలాల (హార్డ్ వాటర్)కు ఎక్కువగా గురి కావడం వల్ల నష్టం మరింత తీవ్రమవుతుంది. అది మీ జుట్టును నిస్తేజంగా, చిట్లి పోయేలా చేస్తుంది. చింపిరిని నియంత్రించడానికి, మీ జుట్టుకు చక్కటి పోషణను అందించడానికి ఒక ప్రభావవంతమైన మార్గం ఒక సాధారణ హెయిర్ ఆయిల్ రొటీన్‌లో పాల్గొనడం. ఎంచుకోవడానికి అనేక హెయిర్ ఆయిల్ ఎంపికలు ఉన్నప్పటికీ, మీరు మీ జుట్టుకు సరైన పదార్థాలతో ఒకదాన్ని ఎంచుకోవాలి. కలబంద చాలా సంవత్సరా లుగా వేసవిలో ఇష్టపడే వాటిలో ఒకటి!అలొవేరాతో కూడిన కొబ్బరి ఆధారిత హెయిర్ ఆయిల్ విశిష్ట మిశ్రమం మీ శిరోజాల్లోకి పది పొరల దాకా చొచ్చుకుపోతుంది. జుట్టు చింపిరి కాకుండా తోడ్పడతుంది. శిరోజ వృద్ధిని పెంచడం, జుట్టు పలచన అయ్యేం దుకు దారి తీసే హెయిర్ ఫాల్ (వెంట్రుకలు రాలిపోవడం)ను నిరోధించేందుకు, మొత్తం మీద వేసవి కాలం లో శిరోజ ఆరోగ్యాన్ని మెరుగుపరిచేందుకు అలొవేరా ఒక గొప్ప దినుసుగా పేరొందింది. అంతేగాకుండా అలొవేరా విటమిన్లు, మినరల్స్ కు బాగా పేరొందింది. అది మాడుకు, జుట్టుకు పోషణను అందిస్తుంది. శిరో జాలను పటిష్ఠం చేస్తుంది. అవి చిట్లిపోకుండా చూస్తుంది. మాడు గోకుడుపెట్టకుండా చేస్తుంది. చుండ్రును కూడా తగ్గిస్తుంది. చిట్కా: ఈ ఆయిల్ ను మాడుపై వెంట్రుకల చివర్ల దాకా మసాజ్ చేయండి. 30 నిమిషాల తరువాత శిరోజాలను కడుక్కోవాలి. మంచి ఫలితాల కోసం వారానికి 2-3 రోజులు దీన్ని ఉపయోగించండి. కాబట్టి, ఈ వేసవి సీజన్‌లో క్రమం తప్పకుండా ఈ హెయిర్‌కేర్ రొటీన్‌లో పాల్గొనండి. అలొవెరా మరియు కొ బ్బరి ఆధారిత హెయిర్ ఆయిల్ మిశ్రమ మంచితనం చింపిరిని నియంత్రించడంలో, మృదువైన పోషణతో కూడిన జుట్టును సాధించడంలో మీకు సహాయం చేస్తుంది.

## దేశప్రజలకు రక్షణ బిజెపి ప్రభుత్వంతోనే సాధ్యం

**- బిజెపి మండల ఉపాధ్యక్షులు కడారి జంగయ్యాయాదవ్**

మాడ్గుల, మేజర్‌న్యూస్ (మే 10): ఉగ్రవాదాన్ని అరికట్టి సంఘ వద్రోహశక్తుల పట్ల కఠినంగా వ్యవ హరించి దేశప్రజలకు రక్షణ కల్పించడం బిజెపి ప్రభుత్వానికే సాధ్యపడుతుందని భారతీయజనతాపార్టీ మాడ్గుల మండల ఉపాధ్యక్షులు కడారి జంగయ్యాయాదవ్ అన్నారు. ప్రధాని నరేంద్రమోది నేతృత్వంలోని కేంద్రప్రభుత్వం గడిచిన పదేండ్ల పాలనలో 370 ఆర్టికల్, త్రిబుల్ తలాక్‌ను రద్దుచేయడంతో పాటు దశాబ్దాల కాలంగా అపరష్కృతంగా వున్న భవ్య రామమందిర నిర్మాణం వంటి అనేక సాహసోపేత నిర్ణయాలకు శ్రీకారం చుట్టినట్లు ఆయన పేర్కొన్నారు. మాడ్గుల మండలం ఫిరోజ్‌నగర్ గ్రామంలో నాగర్‌కర్నూల్ పార్లమెంట్ బిజెపి అభ్యర్థి భరత్‌ప్రసాద్‌కు మద్ధతుగా స్థానిక బిజెపి నాయకులతో కలిసి జంగయ్యాయాదవ్ ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్రంలో మరోమారు నరేంద్రమోది ప్రధానిగా బిజెపి ప్రభుత్వం అధికారంలోకి రావాలంటే ప్రజలంతా భరత్‌ప్రసాద్‌ను భారీ మెజార్టీతో గెలించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ వార్డుసభ్యులు యాతం వెంకటేష్, బిజెపి, బిజెప మోర్చాల నాయకులు డేరంగుల కృష్ణ, కేశ మోని శేఖర్, మహేష్, నీలాల మహేష్, వరికుప్పల రాములు, చిలుక రమేష్, గణేష్ , మేకల మహేష్, కొప్పుల మహేష్, గౌరారం బంద మహేష్, కడారి శివ, కడారి సాయి, బోధ శివ, బన్నె రమేష్ తదితరులు పాల్గొన్నారు.

### కార్పొరేటర్ ఏనుగు రాంరెడ్డి ఆధ్వర్యంలో బిఆర్‌ఎస్ జొరుగా ప్రచారం

బాలాపూర్ మేజర్ న్యూస్ ( మే 10): చేవెళ్ల పార్లమెంట్ ఎంపీ భారత రాష్ట్ర సమితి అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్ కి మద్దతుగా ఇంటింటి ప్రచారం నిర్వహించారు. బడంగ్ పేట మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 24వ డివిజన్ కార్పొరేటర్ ఏనుగు రామ్ రెడ్డి ఆధ్వర్యంలో ఏ ఆర్ సి ఆర్ కాలనీ, వెంకటేశ్వర కాలనీలలో చేవెళ్ల పార్లమెంట్ బి ఆర్ ఎస్ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వరి కి మద్దతుగా ఇంటింటి ప్రచారం కొనసాగించారు. అనంతరం రామ్ రెడ్డి మాట్లాడుతూ.... మాజీ మంత్రి నియోజకవర్గ శాసనసభ్యురాలు సబితా ఇంద్ర రెడ్డి ఆదేశాలనుసారంగా పార్లమెంట్ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్ ని అధిక మెజార్టీతో గెలిపించుకుంటామని పలు కాలనీవాసులు హామీ ఇచ్చారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాలనీవాసులు బి ఆర్ ఏస్ కార్యకర్తలు యువకులు అభిమానులు పాల్గొన్నారు.

## అనుమానాస్పదంగా వ్యక్తి మృతి

జల్ పల్లి, మేజర్ న్యూస్ (మే 10):అనుమాన స్పదంగా వ్యక్తి మృతి చెందిన సంఘటన పహాడీ షరీఫ్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం. బాలాపూర్ మండలం జల్ పల్లి గ్రామంలో నివాసముండే మహమ్మద్ బాబా గత ఆరు సంవత్సరాలుగా జల్ పల్లి మున్సిపాలిటీ శ్రీరామ కాలనీలో అద్దె గదిలో చెత్త వ్యాపారం చేస్తున్నాడు. మహేష్(30) అనే వ్యక్తి రెండు సంవత్సరాల నుండి వాటర్ బాటిల్స్,ప్లాస్టిక్ స్క్రాప్ లను సేకరించి తన దుకాణంలో విక్రయిస్తున్నాడు. దానికోసం అతను అతనికి 200-250 రూపాయలు చెల్లించేవాడు. మహేష్ ఆ డబ్బును ఆహారం, మద్యపానం కోసం ఉపయోగించేవాడని తన దుకాణం ముందు ఉంటాడని, అతను అనారోగ్యంతో బాధపడుతున్నాడని కొన్నిసార్లు మూర్చ పోతాడని అన్నాడు. ఈనెల 09న అస్వస్థకు గురవుతున్న మహేష్ ను ఉస్మానియా ఆసుపత్రికి తీసుకెళ్లాడు. పరీక్షించిన తర్వాత డాక్టర్ అతన్ని అడ్మిట్ చేయాలని అతనితోపాటు ఉండాలని సూచించారు.

## కాంగ్రెస్ పార్టీకి ప్రజల నుంచి విశేష ఆదరణ

**క్యాతం అశోక్ యాదవ్**

గండిపేట్, మేజర్‌న్యూస్ (మే 10) : రాష్ట్రంలో ప్రజల నుంచి కాంగ్రెస్ పార్టీకి విశేష ఆదరణ వస్తుందని నార్సింగి మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు క్యాతం అశోక్ యాదవ్ అన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాక రాష్ట్రంలో ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో సఫలీకృతమయ్యారని వ్యాఖ్యానించారు. శుక్రవారం కాంగ్రెస్ పార్టీ చేవెళ్ల అభ్యర్థి రంజిత్‌రెడ్డి గెలుపు కోసం గండిపేట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు క్యాతం అశోక్ యాదవ్ నార్సింగి మున్సిపాలిటీ పరిధిలోని నార్సింగిలో కాంగ్రెస్ నాయకులతో కలిసి విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రజలు కాంగ్రెస్ పార్టీ నాయకత్వాన్ని విశ్వసిస్తున్నారని వివరించారు. బీజేపీ, బీఆర్‌ఎస్ పార్టీలు ఎన్నికల కోసం ప్రభుత్వంపై బురద జల్లేందుకు యత్నిస్తున్నారని అన్నారు. ఇలాంటి విమర్శలకు ప్రజలు తగిన సమాధానం చెబుతారని ఆయన ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కైరంకొండ వినోద్‌కుమార్, కైరంకొండ రాము, జల్లి వెంకటేష్ ముదిరాజ్ పాల్గొన్నారు.


## ఇంటింటి ప్రచారంలో కారు జోరు

జల్ పల్లి, మేజర్ న్యూస్ (మే 10):జల్ పల్లి మున్సిపాలిటీలో ఇంటింటి ప్రచారంలో కారు జోరు ఊపందుకుంది. పార్లమెంట్ ఎన్నికలలో భాగంగా మాజీ మంత్రి,మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి ఆదేశాల మేరకు చేవెళ్ల బిఆర్‌ఎస్ ఎంపీ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్ కు మద్దతుగా జల్ పల్లి మున్సిపాలిటీ యూత్ వింగ్ వర్కింగ్ ప్రెసిడెంట్ యంజాల అర్జున్,నవపేట్ ఆంజనేయులు,సిద్ధార్థ్ ఆధ్వర్యంలో బిఆర్‌ఎస్ నాయకులు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ. జల్ పల్లి మున్సిపాలిటీ అభివృద్ధి సబితా ఇంద్రారెడ్డి తోనే సాధ్యమని అన్నారు. అలాగే రాబోయే ఎన్నికలలో కారు గుర్తుకు ఓటు వేసి కాసాని జ్ఞానేశ్వర్ ను భారీ మెజారిటీతో గెలిపించి సబితమ్మకు కానుకగా ఇవ్వాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో జల్ పల్లి బిఆర్‌ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మృతుల కుటుంబాలకు రాధాకృష్ణ చారిటబుల్ ట్రస్ట్ రూ. 10వేల ఆర్థిక సహాయం

కడ్తాల్, మేజర్‌న్యూస్ (మే 10): కడ్తాల్ మండలం రావిచెడు గ్రామానికి చెందిన బక్క యాదమ్మ గురువారం రాత్రి గుండెపోటుతో మరణించడం జరిగింది. విషయం తెలుసుకున్న కడ్తాల్ జడ్‌పిటిసి జర్పుల దశరథ్‌నాయక్ శుక్రవారం స్థానిక నాయకులతో కలిసి యాదమ్మ కుటుంబ సభ్యులను పరామర్శించారు. అనంతరం యాదమ్మ మృతదేహానికి పూలమాలవేసి నివాళులర్పించి మృతురాలి కుటుంబ సభ్యులకు జర్పుల రాధాకృష్ణ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా 5వేల రూపాయల ఆర్థికసహాయం అందజేశారు. అదే విధంగా మండల పరిధిలోని ఎక్వాయిపల్లి గ్రామానికి చెందిన మృతుడు వడ్డే నారయ్య కుటుంబానికి 5వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని తన ట్రస్ట్ ద్వారా అందించారు. ఈ కార్యక్రమంలో మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్ ఉప్పల వెంకటేష్, పిఎసిఎస్ చైర్మన్ వెంకటేష్ ఎంపిటిసి గోపాల్, మాజీ ఉపసర్పంచ్ వెంకటేష్, బిఆర్‌ఎస్ నాయకులు వీరయ్య, లింగం, రాజు, కృష్ణయ్య, మల్లేష్ యాదవ్, రవికుమార్, సాయికుమార్ తదితరులు పాల్గొన్నారు.

## నల్లకుంట శంకరమఠంలో శారదాంబకు మహాభిషేకం



నల్లకుంట, మేజర్ న్యూస్: అక్షయ తృాఎతీయ పర్వదినాన్ని పురస్కరించుకుని నల్లకుంటలోని శంకరమఠం లో కోలువైన శ్రీ శారదాంబకు శుక్రవారం పలు విశేష పూజలు నిర్వహించారు. వేద మంత్రాలతో మహాభిషేకం జరిపారు. శంకరమఠంలో శ్రీ శంకర జయంతి మహోత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి. సాయంత్రం బ్రహ్మశ్రీ విశ్వనాథ గోపాలకృాఎష్ణ శాస్త్రి ఆదిశంకరాచార్యులు -ప్రకరణ గ్రంథములు పై ప్రవచించారు. కర్మం, వైరాగ్యం, భక్తి,వివేకం, యోగ్యత, అహంకారం, కోరికలు తదితర అంశాలపై ఆయన భక్తజనరంజకంగా ప్రవచించారు. అనంతరం జరిగిన దినకర్ బృాఎందం వయోలిన్ కచేరి భక్తులను అమితంగా ఆకట్టుకుంది. ఈ కార్యక్రమంలో శంకరమఠం శాఖాధిపతి కృాఎష్ణారావు, పలువురు సంగీత, సాహిత్య ప్రియులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీపై ప్రజలు విశ్వసనీయత కోల్పోయారు

★ ఏఎంసీ చైర్మన్ సురసాని సురేందర్‌రెడ్డి, మన్నే జయేందర్ ముదిరాజ్

★బీఆర్‌ఎస్‌లో చేరిన కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు

కందుకూరు, మేజర్‌న్యూస్ ( మే 10): తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ చెప్పిన ఆరుగ్యారంటీల అమలు చేయాకుండా విఫలం కావడంతో ప్రజలలో విశ్వసనీయత కోల్పోయారని మార్కెట్ కమిటీ చైర్మన్ సురసాని సురేందర్‌రెడ్డి, మండల పార్టి అధ్యక్షులు మన్నే జయేందర్ ముదిరాజ్ అన్నారు. కందుకూరు మండలం అన్నోజిగూడ గ్రామం నుండి కాంగ్రెస్ పార్టీ మాజీ ఉపసర్పంచ్ డిల్లీ యాదయ్య, డిల్లి పెద్ద యాదయ్య, శ్రీనివాస్, డిల్లీ వంశీ, శ్రీనివాస్, 20 మంది కాంగ్రెస్ కార్యకర్తలు సీనియర్ నాయకులు కాకి దశరథ ముదిరాజ్ ఆధ్వర్యంలో బీఆర్‌ఎస్ పార్టీలో చేరారు. బీసీల ముద్దు బిడ్డ చేవేళ్ల పార్లమెంట్ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్ విజయానికి కృషి చేయాలని సూచించారు. ప్రతి ఇంటికి తిరిగి కారుగుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ దేవరశెట్టి చంద్రశేఖర్, శ్రీశైలం, పి.దర్శన్, ప్రశాంత్, నారాయణ, రాజు, డిల్లి కృష్ణ, పుచ్చల జంగయ్య, సత్తయ్య, దాసు తదితరులు పాల్గొన్నారు.